# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 1, నవంబర్ 2023 | 16 పేజీలు


## సంక్షేమ, అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయి

### ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:** వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో మంగళవారం 6వ డివిజన్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ఇంటి ఇంటికి..

16లో..



కలెక్టర్ శశాంక

16లో..

## పోలింగ్ విధులను సమర్ధవంతంగా... నిర్వహించాలి

**మహబూబాబాద్, అక్టోబర్31, ప్రభాతవార్త**

పోలింగ్ విధులను పూర్తి అవగాహన పొంది సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం జిల్లాకేంద్రంలోని ఫాతిమాస్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకుకలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో రెండు సంపూర్ణ నియోజకవర్గాలలో539 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయగామూడు పాక్షిక నియోజకవర్గాలతో కలపి మొత్తం 773పోలింగ్ స్టేషన్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల విధులలో పోలింగ్ అధికారులకు సరఫరా చేసే సామాగ్రిని ఎన్నికల నిబందనల మేరకు తప్పనిసరిగావినియోగించాలన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికలలో మార్పులు చోటుచేసుకున్నందున గమనించాలనివాటిపై పూర్తి అవగాహన పొందాలన్నారు. సమన్వయంతో సంయుక్తంగా ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహిద్దామని, ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేద్దామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సిపిఓ సుబ్బారావు, విద్యాశాఖ అధికారి రామారావు, ఎన్నికల నోడల్ అధికారులు సూర్యనారాయణ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- కలిసొస్తరా...! హ్యాండిస్తారా...!
- వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేటలో అభ్యర్థులకు రెబల్స్ బెడద తప్పదా..?

వివరాలు 2లో..



## హస్తంలో..... అసంతృప్తులు

### పరకాలలో కలిసిని చేతులు....



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా రాష్ట్రంలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ అదిష్టానం తెలంగాణపై ఫోకస్ పెట్టిన విషయం విధితమే అభ్యర్థుల ఎంపికలో ఆచూతూచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ అదిష్టానానికి టిక్కెట్ ఆశించిన బంగపడ్డ అసంతృప్తులను బుజ్జగించడంలో కొన్ని చోట్ల సఫలమైనప్పటికి మరికొన్నిచోట్ల విఫలం అవుతుండటంతో హస్తం అభ్యర్థులకు రెబల్స్ బెడద తప్పదా అనే చర్చ ఓరుగల్లులో జోరందుకుంది. వరంగల్, పశ్చిమ, వర్ధన్నపేట పరకాల స్థానాలకు రెండో లీస్టులో అదిష్టానం పరకాలకు రేవూరి ప్రకాష్‌రెడ్డిని, వర్ధన్నపేటకు కేఆర్.నాగరాజును, వరంగల్ పశ్చిమకు నాయిని రాజేందర్‌రెడ్డికి సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే. కాగా పరకాల నియోజకవర్గంపై ఆశలు పెట్టుకున్న పరకాల ఇంచార్జి సీనియర్ నాయకులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి పోటిపడగా వరంగల్ తూర్పుకు కొండా సురేఖను ఖరారు చేయడంతో కొండా మురళి శాంతించగా ఇనుగాల వెంకట్రాంరెడ్డి తన అనుచర గణంతో నిరసనకు దిగిన విషయం విధీతమే కాగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశంతో పార్టీ సమన్వయ కర్తలు ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డితో మాట్లాడి రేవూరి ఇనుగాల మధ్య రాజీ కుదిర్చారు. కాగా వర్ధన్నపేట టిక్కెట్ దక్కించుక్కు కేఆర్ నాగరాజు కాంగ్రెస్ సీనియర్ నేతలు, కాంగ్రెస్ అబ్జర్వర్‌తో టిక్కెట్ కోసం పోటీపడ్డ మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, నమిండ్ల శ్రీనివాస్ వారి వద్దకు వెళ్లి తనకు సహకరించాలని కోరడం వారి ఇరువురి మధ్య కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్స్ రాజీకుదిర్చారు. కాగా నమిండ్ల శ్రీనివాస్ రాజీ పడినట్లే పడి పోటీలో ఉంటానని పత్రికా సమావేశం నిర్వహించడమే కాకుండా తిరుగుబావుటా ఎగురవేయడంతో నమిండ్ల శ్రీనివాస్ వ్యవహారం వర్ధన్నపేట తాజా అభ్యర్థి నాగరాజుకు

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి



16వ పేజీలో...

జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

**వెంకటాపురం(నూగూరు),అక్టోబర్31,ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఒటు హక్కుని వినియోగించుకోవచ్చు అని ఎటువంటి ప్రలోబాలకు,బెదిరింపులకి బయపడాల్సిన అవసరం లేదని ప్రజలకి పోలీస్ అండగా ఉంటుంది అని ములుగు జిల్లా ఎస్పీ గౌసన ఆలం అన్నారు ఎవరికైన ఇబ్బందులు తలెత్తితే




2లో..

## ఎన్నికల శిక్షణ తరగతులను పరిశీలించిన జిల్లా ఎన్నికల... అధికారి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ రాష్ట్రష శాసనసభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జనగామ పట్టణంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీకళాశాలలో, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని విద్యాజ్యోతి డిగ్రీ పీజీ కళాశాలలో రెండవరోజు కొనసాగుతున్న పీవో, ఏపీవోల ఎన్నికల శిక్షణ తరగతులను మంగళవారం

## రాజీనామా చేసిన నేతలు ఏ పార్టీలోకి ?



2లో..

**ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్**

మానుకోట నియోజకవర్గంలో అనేక మంది అదికార బిఆర్ఎస్‌కు రాజినామా చేస్తుండగా మరికొన్నిచోట్ల కాంగ్రెస్‌కు రాజినామా చేస్తున్నారు.రాజీనామా చేసిన వారు తాము తమ కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసు కుంటామని చెబు తున్నారు.డోర్నకల్‌లో మాత్రం కాంగ్రెస్ బిఆర్ఎస్‌మద్యనే నువ్వానేనా అనేరీతిలో ఉండగా అనేక మంది బిఆర్ఎస్‌లో చేరగా ఇంకా కాంగ్రెస్ అభ్యర్దిని ముందుగా ప్రకటించక పోవడంతో కాంగ్రెస్ చేరికలు కన్పించలేదు . సీటు ఎవ్వరి దక్కు తుందో దానిపై అదారపడి చేరకలు ఉండే అవకాశం ఉంది. ఈనియోజకవర్గంలో ఈ

# హస్తంలో అసంతృప్తులు

**మొదటి పేజి తరువాయి :**

తల నొప్పిగా మారింది. అంతా సవ్యంగా జరి గిందని ప్రచారం చేసుకుంటున్న తరుణంలో నమిండ్ల శ్రీనివాస్ వ్యవహారాన్ని అదిష్టానం దృష్టికి తీసుకెళ్లడానికి హుటాహుటిన హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలిసింది.

**పశ్చిమ కాంగ్రెస్‌లో జంగా కలకలం....**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి తనకే టిక్కెట్ వస్తుందని ప్రచారం సైతం నిర్వహించిన మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పశ్చిమ టిక్కెట్ నాయిని రాజేందర్‌రెడ్డికి అదిష్టానం కేటాయించడంతో అదిష్టానంపై తీవ్ర విమర్శలు చేయడమే కాకుండా పశ్చిమ బరిలో ఉంటానని అదిష్టానానికి అల్టిమేటం జారీచేసిన విషయం తెలిసిందే. పశ్చిమ టిక్కెట్‌పై అది ష్టానం పునర్ఆలోచించాలని లేనిచో తాను బిఎస్‌పి, స్వాతంత్ర్యంగా బరిలోకి దిగుతానని పత్రికా ముఖం గానే ప్రకటించడం తెలిసిందే. జంగాకు మొదటి నుంచి మాస్‌ఫాలోయింగ్ అనుచరగణం, కొందరు కార్పొరేటర్లు కూడా జంగాకు మద్దతునివ్వడంతో తప్పక తాను స్వాతంత్ర్యంగా పోటి చేసి గెలుస్తాననే ధీమాను వ్యక్తం చేస్తూ స్వాతంత్ర్యంగా పోటి చేయడానికి వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది.



కాగా కాంగ్రెస్ అదిష్టానం జంగా విష యంలో సంప్రదింపులు చేయక పోవడం చర్చంశనీయంగా మారింది. టిక్కెట్ దక్కించుకున్న నాయిని రాజేందర్‌రెడ్డి పశ్చిమలో తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాగా మద్దతు కోసం నాయిని జంగా వద్దకు వెళ్లక పోవడం, చర్చలు జరపక పోవడంలో జంగా అనుచరణ వర్గానికి మింగుడు పడటం లేదు. అదిష్టానంపై జంగా రాఘవరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో తన కార్యచరణను ప్రకటిస్తానని జంగా అనుచరులు చెబుతున్నారు. ఏదేమైనా ఈ అసంతృప్తుల బెడద అధికార బిఆర్ఎస్ పార్టీకి కాలిసొచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎన్నికల శిక్షణ తరగతులను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

**మొదటి పేజి తరువాయి :**



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సంద ర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన శిక్షణ పొందిన, పొందుతున్న పీవో, ఏపీ వోలతో ఎన్నికల ముందు రోజు, పోలింగ్‌రోజు తీసుకో వాల్సి న జాగ్రత్తలు, విధులు నిర్వహించడంలో ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. వారి సందేహాలకు సమాధాలను కలెక్టర్ స్వయంగా తెలిపారు. శిక్షణ పొందిన పీవోలను, ఏపీవోలను పిలిచి వివరాలు తెలుసుకున్నారు. పీవో చెక్‌లిస్ట్ ప్రకారం ఎన్నికల సామాగ్రి తనిఖీ చేసుకో వాలన్నారు. టెండరు ఓటు, సర్వీసు ఓటు, ఛాలెంజ్ ఓటు, ఈడీసీ ఓటు, పోస్టల్ బ్యాలెట్ ఓటు, వివిధ రకాల ఓట్లకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పీవోలు పీవో డైరీ, 17సి, జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ వందమీటర్ల పరిధిలో ఎన్నికల నిబంధన ప్రకారం అన్ని సరిగా ఉన్నాయో లేవో తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ పూర్తయిన తరువాత ఎన్నికలకు సంబంధించిన ప్రతీ సామాగ్రిని సంబంధిత ఎన్నికల కౌంటర్లలో అప్పగించాలని సూచించారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేసిన ఓటర్ వివరాలు, పోస్టల్ బ్యాలెట్, డెత్ ఓటరు, తదితర ఓట్లను మార్క్‌చేసి ఉంటుందని, అందుకు అనుగుణంగా పీవో చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ ఒకరోజు ముందు పోలింగ్‌కేంద్రానికి వెళ్లిన సిబ్బంది స్థానిక పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కలిసి కావాల్సి న మౌలిక వసతులు అన్ని సరిగా ఉన్నాయో లేవో తనిఖీ చేసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారు మొదటి ప్రాధాన్యతగా ఎపిక్ కార్డును కల్పించాలని, ఎన్నికల సంఘం గుర్తించిన వివిధ (12)రకాల కార్డులను పరిగణంలోకి తీసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనర్స్ వారికి శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రాంమూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు, జిల్లా అధికారులు ఇస్మాయిల్, వినోద్‌కుమార్, కె. రాము, అనిల్‌కుమార్, డాక్టర్ మనోహర్, నాగులు, కోర్నెలియస్, రామాచారి, రవీందర్, రమేష్, తహసీల్దార్లు మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్ శిక్షణకోసం వచ్చిన పీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా చేసిన నేతలు ఏ పార్టీలోకి ?

**మొదటి పేజి తరువాయి :**

ఈనియోజకవర్గంలో ఈ రెండుపార్టీలవైపుగానే జనం ఉన్నారు బిజెపి ప్రబావం నామమాత్రమే. ఇక మానుకోట విషయంలోమాత్రం త్రిముకపోటి ఉండే అవకాశం ఉంది. బిజెపిలోకి కూడా చేరికలు పెరిగినవి ప్రదానంగా గూడూరులో అనేకమంది బిఅర్ఎస్ కాంగ్రెస్‌కు రాజినామాచేసి బిజెపిలో చేరారు. ఊహించని విదంగా బిజెపి బలపడుతుండటంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు రెండుగా చీలేఅవకాశం ఉంది, ఇప్పటివరకు అందరికంటే ప్రచారంలో బిజెపి అభ్యర్ధి హుస్సేన్ నాయక్ ఉన్నాడు. పరిచయాలు కూడా బలంగానే ఉన్నాయి స్థానికుడి అనేపేరుతో ఓటర్లవద్దకు పోతున్నాడు, బిఅర్ఎస్‌లో కూడా చేరుతున్నారు. కాంగ్రెస్ తన అభ్యర్ధిని లేట్‌గా ప్రకటించడంతో చేరికలు నామమాత్రంగానే ఉన్నాయి. గతరెండు మూడు రోజులుగా ప్రజాప్రతినిదుల ,కౌన్సిలర్లు కీలక నేతలు తమ పదవులకు రాజీనామా చేశారు .వీరంతా కాంగ్రెస్‌లోకి లైన్ కడుతారా, లేదంటే బిజెపి వైపుగా ప్రయాణం చేస్తారోతెలియదు కాని రాజీ నామచేసి రోడ్డుపై నిలబడ్డారు. ఇప్పటికే బిజెపి అసమ్మతినేతలతో రాజినామాచేసిన వారితో సంప్రదింపులు కొనసాగిస్తున్నది. ఇక కాంగ్రెస్ అభ్యర్ధి పేరువచ్చి రెండు మూడు రోజులే కావస్తుండటంతో తమ పార్టీలోని అసమ్మతి నేతలను ఒకతాటిపైకి తేవడం కోసం ప్రదానంగా జిల్లా అద్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి పావులు కదుపుతున్నాడు. ఇప్పటికే కాంగ్రెస్‌జోషిలో ఉంది. తాము గెలుస్తామనే దీమాతోనే ఉన్నట్లుగా కన్పిస్తుంది కార్యకర్తల నాయకులమాటలు కూడాఅలావిన్పిస్తున్నాయి. ప్రస్తుతం బలరాం మద్దతుదారులుగా ఉన్న ముఖ్యనేతలను అభ్యర్ధి కలిశాడు, మంగళవారం అర్బన్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్‌అభ్యర్ధి గెలుపు కోసం సమిష్టిగా పని చెయ్యాలని తీర్మాణం చేశారు. ఇదే సమయంలో పోటిచేసే అభ్యర్ధి వస్తాడని అనుకుంటే కారణాలు తెలియదుగాని రాలేదు దీంతో క్యాడర్ కునిరాశ కలి గింది. తాము బలరాం నాయక్‌కు సీటు కావాలని కోరిన మాట వాస్తవమే కాని అదిష్టానం డాక్టర్ మురళీనాయక్‌ను అభ్యర్ధిగా ప్రకటించింది పార్టీ అభ్యర్ధికే తమ మద్దతు ఇస్తున్నా, కనీసం వచ్చి మద్దతు ఇవ్వాలని కోరడం కోసం కూడా రాలేదనేది బలరాంవర్గీయుల అరోపణ. ఇక బెల్లయ్యానాయక్ మద్దతు దారులవద్దకు కనీసం పోలేదు ఇది ఇలా ఉండగా రాజీనామా చేసిన వారు ఏపార్టీలో చేరితే అపార్టీకి మేలు జరుగుతుంది. అలా కాకుండా కాంగ్రెస్ బిజెపిలు రాజినామాచేసినవారిని సెరిసగంగా చీల్చి చేర్చుకుంటే నష్టమే, ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఒకవైపుగా పోకుండా రెండుగా విడిపోతే ఎవ్వరికి మేలు జరుతుందో అర్ధం చేసుకోవచ్చు. దీంతో రాజీనామా చేసిన కీలకనేతలు ఏపార్టీలో చేరుతారోఅనేది మానుకోట నియోజకవర్గంలో ఉత్కంఠతగా ఉంది.



# బెటాలియన్ లో బదిలీపై వెళ్తున్న యూనిట్ డాక్టర్ కి సన్మానం

*ఖిలా వరంగల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త:*



ఖిలా వరంగల్ మండలం మామునూర్ నాలుగవ బెటాలియన్ యూనిట్ డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న విజయ్ కుమార్ ఉన్నత వైద్య విద్యను అభ్యసించడానికి వెళ్తున్న సందర్భంగా నాలుగవ బెటాలియన్ కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ డాక్టర్ ఎల్లప్పుడు అందుడాటులో ఉండి తన విలువైన సేవలను బెటాలియన్ సిబ్బందికి అందించారని కొనియాడారు. బెటాలియన్ నుంచి వెళ్ళిపోతున్నప్పటికీ ఎల్లవేళలా తోడుగా ఉంటామని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రమేష్, శోభన్, వెంకటేశ్వర్లు, దయాశీల, రాజ్ కుమార్, అశోక్, అధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ పశ్చిమలో
# బిజెపిదే గెలుపు

**- ప్రధాని మోడి ఇచ్చిన నిధులతోనే మహానగరం అభివృద్ధి**

**- ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు చేసిందేమి లేదు**

**- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని బిజెపి గెలుపు ఖాయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ అన్నారు. మంగళవారం ఉదయం నియోజకవర్గంలోని భద్రకాళి బండ్ వద్ద వాకర్స్‌ను అదే విధంగా 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్ ఆధ్వర్యంలో 8వ డివిజన్ పరిధిలో ప్రజలను కలిసి బిజెపి మద్దతు పలకాలని కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం 30వ డివిజన్‌లో ముఖ్య అతిథి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మురళీధర్‌గౌడ్‌తో బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, కొండి జితేందర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గంద్రతి శ్రీనివాస్, కార్యదర్శి బైరి శ్రావణ్, మోర్చాల అధ్యక్షులు విజయలక్ష్మి, భరత్‌గౌడ్, ఇతర బిజెపి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. వరంగల్ నగరానికి కేంద్రంలోని మోడిగారి ప్రభుత్వం ఇచ్చిన నిధులను, చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఆదరించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల భారీ సంఖ్యలో తరళివచ్చారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ బిజెపితోనే తెలంగాణతో పాటు వరంగల్ అభ్యర్థి సాధ్యమవుతుందని అన్నారు. వరంగల్ మహానగరానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారీగా నిధులు విడుదల చేశారని, ఆ నిధులతోనే ఈ రోజు నగరంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రజలకు చేసిందేమిలేదని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయ్యారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఏనాడు ప్రజల కోసం పనిచేయలేదని విమర్శించారు. ఈ అసెంబీన ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి, బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# కాకతీయ యూనివర్శిటీ డిగ్రీ ఫీజులు తగ్గించాలి

**నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
కాకతీయ యూనివర్శిటీ డిగ్రీ ఫీజులు తగ్గించాలని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా కాకతీయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌కి మంగళవారం ఏబిఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీ పరిధిలో డిగ్రీ మొదటి రెండవ మూడవ సంవత్సరం విద్యార్థుల రిజిస్ట్రేషన్ ఫీజు మరియు సంక్షేమ నిధి యూనివర్శిటీ టోర్నమెంట్ ఫీజు పేర్లతో ఇష్ట రీతులో ఫీజు పెంచి విద్యార్థుల నుండి గతంలో ఫీజు కంటే(900) ఉంటే 2500 రూపాయలు పెంచి విద్యార్థులను విద్యకు దూరం చేసే పని చేస్తున్నారని అన్నారు. పెంచిన యూనివర్శిటీ ఫీజుతో పాటు పరీక్ష ఫీజు చెల్లించక విద్యార్థులు విద్యను మధ్యలో ఆపివేసి పరిస్థితి నెలకొందని అన్నారు. కావున పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కాకతీయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ మరియు పాలకమండలి సభ్యులను ఏబిఎస్ఎఫ్ పక్షాన కోరుతున్నామని లేని పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో సిద్ధు, ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రమోద్, విష్ణు, రఘు, రమేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వాహణపై శిక్షణా కార్యక్రమం

**నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని బిట్స్ కాలేజిలో పోలింగ్ అధికారులకి, సహాయ పోలింగ్ అధికారులకు, ప్రత్యేకంగా ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగిందని నియోజకవర్గం రిటరినంగ్ అధికారి, రెవిన్యూ డివిజన్ అధికారి కే.కృష్ణవేణి అన్నారు. ఈకార్యక్రమం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా



కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాలు, ఎలక్షన్ కమీషన్ గైడ్‌లైన్స్ ననుసరించి రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొత్తం 721 పోలింగ్ సిబ్బంది, మొదటి రోజున 370 మంది పీవోలు, ఏపీవోలకు 8మంది మాస్టర్ ట్రైనర్స్‌తో ఎన్నికల విధి విధానాలపై మొదటి రోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, నెడు రెండవ రోజు కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి కిరణ్కుమార్, నర్సంపేట నియోజకవర్గం తహసీల్దార్లు, పోలింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభతవార్త**
రుద్రగూడెం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినారు. బిఆర్ఎస్ పార్టీలో గుండెబోయిన కుమార్, ఈర్ల రాంమూర్తి, ఈర్ల నాగరాజు, మెరుగు రవితేజ, కొత్తగట్టు శ్రీను, ఈర్ల దేవేందర్, బయ్య వెంకటేష్, మంద రమేష్, పిండి రాజు, బయ్య వెంకటేష్, తియ్యాలపురపు బాలముత్తు, ఈర్ల గణేష్, ఈర్ల రవి, ఈర్ల భరత్, మేడమీది అమరేందర్‌లు చేరారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇచ్చార్జ్ శెట్టిపల్లి మురళి, నాయకులు గందే శ్రీనివాస్ గుప్తా, పింగిలి శివాజీ, కోటి లింగాచారి, సూరయ్య, స్థానిక సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**దుగ్గొండి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగ్గం మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ లింగాలరమేష్, నాయకులు మంద శ్రీను, గొర్కటి రాజ్‌కుమార్, మంద అనిల్, రంగు వెంకటేశ్వర్లు, రాజేందర్, శ్రీను పాల్గొన్నారు.



## కొండచిలువను చంపిన గ్రామస్తులు

**గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మేక పిల్లను పట్టి తినబోయిన కొండ చిలువను యువకులు హతమార్చిన సంఘటన మండలంలోని మట్టెవాడ గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామంలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో మేత మేస్తున్న మేకల మందలోని ఓ మేక పిల్లను కొండ చిలువ పట్టి తినే ప్రయత్నం చేయగా మేక పిల్ల అరవడంతో ఆ ప్రాంతానికి వెళ్లి చూసిన పలువురు దానిని చంపి మేకపిల్లను కాపాడినట్లు గ్రామస్తులు తెలిపారు. పాము సుమారు పది అడుగుల పొడవు ఉంటుందని వారు తెలిపారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి



**గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ప్రధానిగా దేశానికి ఇందిరాగాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మండల అధ్యక్షుడు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంటి స్వామి, నాయకులు యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీను, రసూల్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నాయకుల చేరిక

**మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
మండలంలోని నర్సింగాపూర్, బోరల్లగూడెం గ్రామాలకు పలువురు బిఆర్ఎస్ నాయకులు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. నర్సింగపూర్ నుండి గుడికందుల సతీష్, బోర్లగూడెం నుండి సుధాటి సుగుణాకర్, బిజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు ఠాగూర్ రవి తదితరులు చేరినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు పక్కల సడవలి, పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, నాయకులు లింగమల్ల దుర్గయ్య, ముక్కెర రాజమల్లు, రాజయ్య, ఎండి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పథకం ప్రకారమే రైతు రవి హత్య

### భార్య ఆమె ప్రియుడు అరెస్టు

**గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని దుబ్బగూడెం గ్రామ శివారులోని తన పంట చేనులో వారం రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో విద్యుద్ఘాతానికి గురై అజ్మీరా రవి అనే రైతు మృతి చెందిన కేసులో పోలీసులు మిస్టరీని ఛేధించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో మృతుడి భార్యే తన ప్రియుడితో కలిసి పథకం ప్రకారం రవిని హత్య చేయించినట్లు పోలీసులు తమ దర్యాప్తులో తేల్చేసారు. ఈమేరకు మంగళవారం కేసు వివరాలను గూడూరు సిఐ కె ఫణిధర్ వెల్లడించారు. దుబ్బగూడెం గ్రామానికి చెందిన అజ్మీర రవి ఈనెల 24న తన పొలంలో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందగా అతని తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతుడి భార్య కవిత తనకు వరసకు మరిదైన అదే గ్రామానికి చెందిన శివకుమార్‌తో ఏడు సంవత్సరాలుగా వివాహేతర సంబంధం నెరుపుతుండడంతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవని, ఈ క్రమంలో పలుమార్లు పెద్దమనుషులు పంచాయితిలు చేసి చెప్పినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. పైగా రవిని తమకు అడ్డు తొలిగించుకోవాలన్న దుష్ట ఆలోచనతో అతనిని హతమార్చేందుకు పథకం పన్నారన్నారు. ఈ క్రమంలో తమ పథకంలో భాగంగా ఈనెల 23న సాయంత్రం రవి పొలంలోకి వెళ్లిన శివకుమార్ విద్యుత్ వైరును పొలం పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇచ్చి వెళ్లాడని, తెల్లవారి పొలానికి మందు కొట్టేందుకు వెళ్లిన రవి పొలంలో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ తెలిపారు. పథకం ప్రకారం రవిని హతమార్చిన అతని భార్య కవిత, ఆమె ప్రియుడు అజ్మీరా శివకుమార్‌లను మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచినట్లు సిఐ ఫణిధర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ రాణాప్రతాప్, పిఎస్ఐ వంశీధర్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి రాజు

**దుగ్గొండి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి రాజును నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నియమించనున్నట్లు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్, నియమక పత్రాన్ని అందజేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. రాభోయే ఎన్నికల కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటు పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్‌పై సంబురాలు

**గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



స్కిల్ డెవలప్‌మేంట్ స్కాం కేసులో నిందితుడుగా ఇన్ని రోజులు రిమాండ్‌లో ఉన్న ఎపి మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మంగళవారం బెయిల్‌పై విడుదల కావడం పట్ల మండలంలోని ఆ పార్టీకి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేసారు. రిమాండ్‌కు వెళ్లిన 52 రోజుల తర్వాత కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం ఆయన జైలు నుండి బయటకు రావడం ఆనందదాయకమని పేర్కొంటూ గూడూరు బస్టాండ్ సెంటర్‌లో, మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో టిడిపి నాయకులు బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గట్టు రమేష్, బద్రు, బోడ రవి, బొల్లికొండ శ్రీనివాస్, కోటయ్య పాల్గొనగా వీరికి సంఘీభావంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు కంకటి ముక్తేశ్వర్‌గౌడ్, అభిరాం, చంద్రబాబు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-పోలీంగ్ బూత్‌ల పర్యవేక్షణ**

**-నాయకులకు అవగాహన**

**చిట్యాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికలను ప్రశాతం వాతావరణంలో నిర్వహించుటకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మండలంలోని చల్లగరిగ, చింతకుంట రామయ్య పల్లి గ్రామాలను ఆయన సందర్శించి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మండలాల మధ్య చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, డబ్బులు, బంగారం తీసుకు వెళ్లేవారు సరియైన ఆధారాలతో వెళ్లాలని సూచించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపుల నిర్వహణను నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు, ఆకతాయిలు తారస పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎన్నికల విధులకు



ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నూరు శాతం ఓటింగ్ జరిగేలా ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, అధికారులు సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ వెంట డీస్పీ అడ్లూరి రాములు, సిఐ వేణుచందర్, చిట్యాల, రేగొండ, మొగుళ్లపల్లి, టేకుమట్ల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# ఓటమి భయంతోనే పిరికిపంద చర్య

**-ప్రభాకర్ రెడ్డిపై దాడి హేయమైన చర్య**

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి**

**మల్హర్‌రావు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దిగ్విజయంగా పాలన సాగిందని,



అలాంటి ప్రశాంత వాతావరణంను చెగడొట్టడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని అందుకు నిదర్శనం దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నమే అని విమర్శించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే మాతడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో హత్య రాజకీయాలకు పునాది వేసిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసి దీనికి ప్రోత్సహిస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంబడే రాజీనామా చేసి తన నిజాయితీని చాటాలన్నారు. ఈకార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మండల నాయకులు కోట రవి గౌడ్, తాజోద్దిన్, వాల యాదగిరి రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆశీర్వదించి గెలిపిస్తే హామీలన్నీ అమలు చేస్తాం

**-ప్రజాదీవెన యాత్రలో గండ్ర సత్యనారాయణ రావు**

**చిట్యాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఆరు గ్యారంటీల హామీలన్నింటిని 100రోజుల్లోనే అమలు చేస్తుందని కాంగ్రెస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలో ప్రజాదీవెన యాత్రలో ఉత్సాహంగా చిట్యాల మండలంలోని దూత్‌పల్లి, లక్ష్మీపూర్ తండా, ఒడితల, పాసిగడ్డ తండా, గోపాలపురం, వెంకటేశ్వర్లపల్లి, కొత్తపేట, పాసిగడ్డ తండా, ముచినిపర్తి, చల్లగరిగ గ్రామాలలో గండ్ర సత్యనారాయణ రావు నిర్వహించారు. గ్రామాలల్లో ప్రజాదీవెన యాత్రకు ప్రజలు, మహిళలు బ్రహ్మరథం పడుతూ మంగళ హారతులు, బంతిపూలతో జిఎస్ఆర్‌కు స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి..ఇచ్చిన హామీలన్నింటీని 100రోజుల్లోనే అమలు చేస్తుందని జిఎస్ఆర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు మధు వంశీ కృష్ణ, రమేష్, రత్నాకర్ రెడ్డి, సమ్మయ్య, శంకర్, తిరుపతి, అనిల్, కొమురయ్య, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై అవగాహన



**మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

మండలంలోని రేగులగూడెం, పెగడపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టారు. పెగడపల్లిలో యూత్ కాంగ్రె ౯ అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవర భూలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ఆరు గ్యారంటీ పథకాలపై కార్డులను అందజేస్తూ అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, జడ్పీటీసీ లింగమల్ల వారధ-దుర్గయ్య,, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య, మహిళా అధ్యక్షురాలు జాడి కీర్తి, మండల ఉపాధ్యక్షులు గడ్డం రాజబాపు, రాజునాయక్, ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడీ రాజయ్య, పెగడపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, మహిళా అధ్యక్షురాలు కోడి రమ, ఎస్సీ సెల గ్రామ అధ్యక్షుడు వావిళ్ల మధూకర్, వార్డుమెంబర్ ఓదేలు, సీనీయర్ నాయకుఉల బలరాం నాయక్, లచ్చిరామ్ నాయక్, ప్రహ్లాద్ నాయక్, రాజారాం నాయక్, బాల్ నాయక్, కత్తర్ల పోషన్న, తైనేని సమ్మయ్య, జయరాం నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంసింగ్ నాయక్, వావిళ్ల రవి, హట్కర్ సురేష్, చేనపూరి రాకేష్, చకినాల సునీల్, చేనపూరి రాజు, అజ్మీరా నితిన్, జాటోత్ రవి, అజ్మీర శ్రీను, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్ట మధు గెలుపుకై కృషి చేయాలి

**-బిఆర్ఎస్ మేనిఫేస్టోతో నాయకుల అవగాహన**

**మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ మ్యానిఫేస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడోసారి కేసిఆర్‌ను పుట్ట మధులను గెలిపించుకోవాలని గ్రామ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, డాక్టర్ కాసర్ల రాజ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు జాటోత్ కిరణ్ నాయక్, యూత్ అధ్యక్షుడు కోలకాని సతీష్, ఉపసర్పంచ్ కోట స్వామి, కోడి బాపు, చిరంజీవి, సురేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

**-చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్**



**చిట్యాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని ఈత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అందుకుతండాలో నాయకుఉల, కార్యకర్తలు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హజరైన జడ్పీటీసీ సాగర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమం ప్రతి గడపకు చేరిందని తెలిపారు. అభివృద్ధి చేసిన పార్టీకు ఓటు అడిగు హక్కు ఉటంఉందని స్పష్టం చేశారు. మాయ మాటలతో వస్తున్న ప్రతిపక్ష పార్టీల నేతల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. గ్రామాలలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధంకి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కూర మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ వర్థంతి వేడుకలు

**మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

మండలంలోని పెగడపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పక్కల పడువలి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య, మండల మహిళా అధ్యక్షురాలు జాతీ కీర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రాజు నాయక్, మండల రైతు కమిటీ కార్యదర్శి చకినాల రాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జాడీ రాజయ్య, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, పెగడపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలు కోడి రమ, ఎస్సీ సెల గ్రామశాఖ అధ్యక్షుడు వావిళ్ల మధూకర్, వార్డుమెంబర్ ఓదేలు, సీనీయర్ నాయకులు బలరాం నాయక్, లచ్చిరామ్ నాయక్, ప్రహ్లాద్ నాయక్, రాజారాం నాయక్, బాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏంసింగ్ వావిళ్ల రవి, అజ్మీర నితిన్, చేనాపూరి రాకేష్, జాటోత్ రవి, హట్కర్ సురేష్, అజ్మీర శ్రీను, చందు, కాంగ్రెస్ పారీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత దివాస్ ప్రతిజ్ఞ

**కాటారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జాతీయ సమైక్యత దివాస్ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కాటారం యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# వినయన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

- సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
కారు గుర్తుకు ఓటు వేసి వినయన్నను భారీ మెజార్టీతో గెలిపించండని కుడా ఛైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ కోరారు. 31వ డివిజన్ న్యూ శాయంపేటలో మంగళవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఓటుర్లను కలిశారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో 9 ఏండ్లలో దాదాపు 5వేల కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని వివరించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే నాయకులు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకుడు వినయన్న అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించే లీడర్ వినయ్ భాస్కర్ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష నాయకులకు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని, వారికి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇన్చార్జ్ జోరిక రమేష్, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, డివిజన్ అధ్యక్షులు వెంకన్న, సీనియర్ నాయకులు జానకి రాములు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో నేషనల్ యూనిటీ డే వేడుకలు




**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31 ప్రభాతవార్త :**
యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్‌ను జరుపుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ఎల్.సౌజన్య జి తెలిపారు. స్వతంత్ర భారత తొలి హోంమంత్రి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించి రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె.భాగ్యలక్ష్మీ, డాక్టర్ లలితకుమారి, అన్నపూర్ణ, డాక్టర్ ప్రీతి, డాక్టర్ జ్యోత్స్న, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులతో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ పెంపు



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31 ప్రభాతవార్త :**
పూర్వ విద్యార్థులతో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ పెంపు అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ పూర్వ విద్యార్థి, బెంగళూరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య తిరుపతి గుడి (1999-2001) తనను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో మాట్లాడారు. కేయూ బలమైన పూర్వ విద్యార్థుల సమూహం ఉందని అన్నారు. విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని, అకాడమిక్ అంశాల్లో ఇక్కడి విద్యార్థులకు గైడ్ చేయాలని అన్నారు. ఈసందర్భంగా ఆచార్య తిరుపతి గుడి ని వీసీ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో ఆచార్య పి.మల్లారెడ్డి, విశ్రాంత గణితశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సమైక్యత దినోత్సవం




**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31 ప్రభాతవార్త :**
హనుమకొండ సుబేదారిలోని కేయూ అవుట్సైడ్ సైన్స్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలోని జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు విద్యార్థులు, అధ్యాపకులచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం ఉక్కుమనిషిగా గుర్తిస్తుందని, వల్లభాయ్ పటేల్ క్రమశిక్షణ మొక్కవోని ధైర్యంతో దేశంలోని వివిధ ప్రాంతాలలోని సంస్థానాలను 1947 స్వాతంత్రం అనంతరం భారతదేశంలో విలీనం చేశాడని, అందులో భాగంగానే నిజాం పరిపాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని 1948, సెప్టెంబరు 17న పోలీస్ చర్య చేపట్టి నిజాం రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసిన గొప్ప మహానాయకుడు అని అన్నారు. అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవాపథకం అధికారులు డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అభివృద్ధే గెలిపిస్తాయి

- కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలి - బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను



**పరకాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించడం పక్కా అని బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను పేర్కొన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని 41, 44, 45, 38 బూత్ కమిటీల సన్నాహక సమావేశం పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిదులు, మాజీ ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటి సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, సానుభూతిపరులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డా.మడికొండ శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రాన్ని సీఎం కేసిఆర్ అభివృద్ధి చేశారని, మరోమారు ప్రజలను ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కు ఉందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నేతల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, బండి సారంగపాణి, నిప్పాని సత్యనారాయ, పావుశెట్టి వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి మేరుగు శ్రీశైలం, నాయకులు జాఫర్ రిజ్వీ, బండారి సుగుణాకర్, దుంపేటి నాగరాజు, నక్క చిరంజీవి, పోరండ్ల సత్యనారాయణ, రాచర్ల అశోక్, బాసాని దయాకర్, కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, నల్లెల్ల జ్యోతి, అనిల్, నాయకులు చందుపట్ల నర్సింహారెడ్డి, వార్డుకమిటీ అధ్యక్షులు చట్ల వెంకన్న, ఉడుత సుమన్, బండి నరేష్, బొచ్చు శ్రీను, రాయబారపు అనిల్, అల్తాప్ తదితరులుపాల్గొన్నారు.

## బీసీలకు ముఖ్యమంత్రి సీటు కావాలి



**పరకాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
బీసీలకు గొర్ల కాదు, ముఖ్యమంత్రి సీటు కావాలని, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలో బీసీ ఆత్మీయ సమ్మేళనం లలిత కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి దేవ సాంబయ్య, మంద ఐలయ్య, డాక్టర్ కాళిప్రసాద్‌రావు, డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఒక పేరు సంపాదించుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి బీసీ బిడ్డ అవడం గర్వకారణం అని అన్నారు, రాబోయే ఎన్నికల్లో రెడ్డి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని వారిపై మన బీసీ బిడ్డ బిజెపి పార్టీ పోటీ చేస్తున్నారని మనందరి ఓటు బీసీ బిడ్డకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పరకాల గడ్డ బీసీ అడ్డ అని చాటాలని బీసీ ప్రజలను కోరారు. శ్రీశ్రీ అన్నట్లు ముఖ్యమంత్రి పదవి రిజర్వేష్ ఎందుకు లేదని ప్రశ్నించారు. అగ్రవర్ణాల మాటలకు తలొగ్గి బీసీలకు అన్యాయం చేస్తామా కాపాడు కుంటామా మనమందరం ఐక్యమత్యంతో ఉంటే మన బీసీ బిడ్డ ఇక్కడ ఎమ్మెల్యేగా, అక్కడ ముఖ్యమంత్రిగా గెలుపొందుతాడని బీసీ అందరం ఐక్యమత్యంగా బీసీలకు ఓటేద్దామని పిలుపునిచ్చారు.

## మండలంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
హస్తం గుర్తుకు ఓటేసి సీతక్కని గెలిపిచాలని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో, చల్వాయి, సోమలగడ్డ, పసర, కర్లపల్లి, దుంపెల్లిగూడెం, కోటగడ్డ, ముత్తాపూర్, మొద్దులగూడెం, బాలాజీనగర్, గాంధీనగర్ గ్రామాల్లో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన, గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అదేవిధంగా తెళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి-నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్, గోవిదాసు ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, కణతల నాగేందర్ రావు, రామచంద్రపే వెంకటేశ్వర్ రావు, పులుగుజ్జు వెం ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుకు తప్పిన పెను ప్రమాదం



**హన్మకొండ ప్రతినిధ ప్రభాతవార్త 31, అక్టోబర్**
మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సుకు పెను ప్రమాదం తప్పింది. వరంగల్ నుండి తొర్రూరుకు వెళ్తున్న లారీ రాయపర్తి పోలీస్ స్టేషన్‌కి అతి సమీపంలో రోడ్డుపైకి హఠాత్తుగా వచ్చిన గొర్రెలను లారీ ఢీకొనడంతో రెండు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వెనకాలే వస్తున్న తొర్రూరు డిపోకి చెందిన ఆర్టీసి బస్సు సడెన్‌గా లారీ వెనక భాగాన్ని ఢీ కొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న బారాస మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, తన వాహనంలో క్షతగాత్రులను వర్ధన్నపేట ప్రభుత్వం హాస్పిటల్‌కు పంపించారు.

# నర్సంపేట వార్త

## మోసపూరిత బిఆర్ఎస్ పాలనకు ముగింపు పలకాలి

- మాజీ ఎమ్మెల్యే దొంతి

- కాంగ్రెస్‌లో చేరిన చెన్నారావుపేట ఎంపిపి

చెన్నారావుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని మోసపూరిత బిఆర్ఎస్ పాలనకు ముగింపు పలకాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపిపి బాదావత్ విజేందర్, సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, మాజీ సైనికులు చింతకింది వంశీలతో పాటు మరికొంత మంది దొంతి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు మోసం చేశాడన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మీ ఇంటికి పంపే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి తీరుతా మన్నారు. ఎన్నికల్లో తనకు ప్రజలు అండగా నిలిస్తే ఐదేళ్ల వారికి సేవకుడిగా ఉంటానన్నారు. అనంతరం తొగరు చెన్నారెడ్డి మాట్లాడుతూ చినిగి బనియన్లు, తొడుక్కొని తిరిగే నర్సంపేట ఎమ్మెల్యేకు 100ల కోట్లు ఎలా వచ్చాయో ప్రజలు గమనించాలని అన్నారు. ఒక్కసారి అధికారంలో ఉంటేనే ఇంత అవినీతి అయితే మరోసారి అవకాశం ఇస్తే ప్రజలు తట్టుకోలేరని అన్నారు. కావున ఈ నవంబర్ 30న జరగ బోయే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధిచెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో దొంతి మాధవరెడ్డిని



గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిల్లా, బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్లు, మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, మాజీ ఎంపిటిసిలు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. మంగళవారం నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో భారత తొలి మహిళ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకురాలు అని ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేసి ప్రతి



పేదవాడికి అండగా నిలబడిన గొప్పనేత ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మభాయ్, ఆడెపు రమాదేవి, బాణాల ప్రసన్న, దేశి లక్ష్మి, కుంకీసా అరుణ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం, కార్యదర్శులు గొరె నవీన్, మోటం రవి, నాంపల్లి వెంకటేశ్వర్లు, చిప్ప నాగ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గంధం నరేందర్, ఎడ్ల ప్రతాపరెడ్డి, నాడెం నగేష్, దండెం రతన్ కుమార్, కోల చరణ్, ముత్యాల వీరస్వామి, పిన్నింటి కిరణ్ కుమార్, మహేందర్, మనుగొండ రాజేష్, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్, కట్టంగూరి మనోహర్, ఒరగంటి మధు, ఒరగంటి సదానందం, అల్లి అనిల్, గోపు మహేందర్ రెడ్డి, హనుమకొండ ఆనంద్, దేశి పటేల్ మరియు నర్సంపేట ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇక నా జీవితం ప్రజాసేవకే అంకితం

-బిఎస్పి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఇక నా జీవితం ప్రజాసేవకే అంకితం అని బిఎస్పి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ అన్నారు. మంగళవారం నర్సంపేటలో బిఎస్పి పార్టీ కార్యాలయంలో బుర్రి సాగర్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో డాక్టర్ గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి ధన్యవాదాలు. నర్సంపేటలో దోపిడిదారులు కమిషన్ల కోసం కాంట్రాక్టులు చేసేవారు. వారి సొంత ప్రయోజనాల కోసం వారి వారి అభివృద్ధిని చూసుకున్నారు తప్ప ప్రజల, ప్రజల అభివృద్ధి గాలికి వదిలేసిన ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలి అని అన్నారు. బహుజనుల మందరం ఏకమయ్యే సమయం వచ్చింది మన రాజ్యం కోసం, మనం పోరాడుదాం ఏడు శాతం ఉన్నోళ్ల దగ్గర అడుక్కొని బిచ్చగాళ్లం కావద్దు, మన రాజ్యంలో మనమే రాజులవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటరి రాములు, బీఎస్పీ నియోజకవర్గ నాయకులు బస్కె అశోక్, బీఎస్పీ మండల



నాయకులు తనువుల శ్రీకాంత్, బీఎస్పీ మండల నాయకులు మంచాల హరీష్, మండల నాయకులు వెండి కుమార్, బీఎస్పీ మండల నాయకులు సొరపు ప్రసంగి, ఈరెల్లి నగేష్, చందు నాయక్, ప్రవీణ్ ముదిరాజ్, విజయ్ నాయక్, క్రాంతి కుమార్, రాకేష్, రాజేష్, ప్రవళిక, బీఎస్పీ నాయకురాలు, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవ్ ఆత్మహత్యకు నారాయణ కాలేజ్ యాజమాన్యం బాధ్యత వహించాలి



నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నారాయణ కాలేజ్‌లో అధిక మార్కులు, ర్యాంకు తెచ్చుకోవాలని తీవ్ర ఒత్తిడితో కూడిన వేధింపులకు వైభవ్ అనే ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి వైభవ్ ఆత్మహత్యకు నారాయణ కాలేజ్ యాజమాన్యము బాధ్యత వహించాలని తక్షణమే కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై చట్టరీత్యా చర్యలు తీసు కోవాలని పీడీఎస్ యు, ఏబి ఎస్ఎఫ్, ఏఐ ఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో విద్యార్థి సంఘాల సమావేశంలో వారు మాట్లా డుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఆత్మహత్యలకు నారాయణ, శ్రీచైతన్య లాంటి కార్పొరేట్ కాలేజీలు నిలయాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు, విద్యార్థుల వద్ద నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ మార్కుల పేరిట ర్యాంకుల పేరిట విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తూ విద్యార్థుల శవాలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేవారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఆత్మహత్య చేసుకున్న వైభవ్ కుటుంబానికి సరైన న్యాయం చేయాలని, రాష్ట్రంలో కొనసాగుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలని, హైదరాబాద్‌లోని చైతన్యపురి నారాయణ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్య



నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మెదక్ ఎంపి దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యా యత్నం చేయడం హేయమైన చర్య అని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల ఇంచార్జి వీ.ప్రకాష్‌లు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను ఎదుర్కొనే సత్తా లేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు అనే వ్యక్తితో దాడి చేయించారని ఇది పరికిపంద చర్యగా భావిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆది నుంచి హత్యా రాజకీయాలు ప్రేరేపించే వారే ఉన్నారన్నారు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మర్రి చెన్నారెడ్డిలు రాష్ట్రంలో హత్యా రాజకీయాలు చేపట్టగా వరంగల్ జిల్లాలో హైగ్రీవచారికూడా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇతర పార్టీలపై హత్యా రాజకీయాలు చేశాడన్నారు. ఇలాంటి సంస్కృతిని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో వ్యతిరేకిస్తుందని ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు తప్పా హత్యా రాజకీయాలను కాదన్నారు. ఈ దాడిని ప్రజలందరు ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి నల్లా మనోహర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, నాయకులు నీలా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటికి ప్రచారం



నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

10వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటికి ప్రచారం చేపట్టారు. నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా 10వ వార్డులోని శివనగర్ ప్రాంతంలో మంగళవారం ఇంటింటికి ముమ్మరంగా కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి ప్రచారం చేశారు. వార్డులోని ప్రతి ఒక్కరికి కేసీఆర్ ఇచ్చినటువంటి పథకాలతో పాటుగా ఈ సారి అధికారం వస్తే అందించే అటువంటి మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి చేర్చుకుంటూ ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ వారిని తప్పకుండా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వార్డులోని యువకులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీ మీద ఉన్నటువంటి అభిమానంతో ప్రతి కుటుంబం నుండి ఒక్కరు చొప్పున పాల్గొని అత్యంత మెజార్టీతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిసి మద్దతు తెలిపి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మరియు వార్డులోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, మహిళ సోదరి మనులు, యూత్ ఆర్గనైజేషన్ వారు, బిఆర్ఎస్ ముఖ్య అనుబంధ సంఘాల వారు పాల్గొన్నారు. జై బిఆర్ఎస్ జైజై బిఆర్ఎస్ పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకే మన ఓటు అని చెప్పి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

# ములుగు వార్త

# వారంటీలేని గ్యారెంటీలు మనకు వద్దు

**-మండల వ్యాప్తంగా బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు**

**-బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

వారంటీ లేని గ్యారెంటీలు మనకు వద్దని, కెసిఆర్ సంక్షేమ పథకాలే ముద్దని, మండలం లోని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని బడే నాగజ్యోతికి బ్రహ్మరథం పట్టిన మచ్చాపూర్, బుసాపూర్. చల్వాయి, గోవిందరావుపేట, దుంపెలగూడెం, రాంనగర్ తండా, ప్రజానీకం బోనాలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. మొద్దులగూడెం, లక్ష్మిపురం, కర్లపల్లి, చంద్రు తండా, పసర చౌరస్తాలో అంగడి సెంటర్లో చేపల వలతో మత్స్యకారుల గౌడ్, వివిధ కుల పెద్దలు ఘనస్వాగతం పలికారు. మండల కేంద్రంలోని 11 గ్రామాలలో ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఈ సారి ములుగుజిల్లా గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట ఎన్నికల ఇంచార్జి సాంబారి సమ్మరావు, గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షుడు సూరపునేని సాయికుమార్,



రైతు బంధు కోర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, బుర్ర సురేందర్, తలసిల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పృథ్వీరాజ్ ఉట్ల వైస్ ఎంపీపీలు, అన్ని గ్రామాల సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మండల అన్ని గ్రామాల రైతు కోఆర్డినేటర్లు మండల ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల మాజీలు, అధ్యక్షులు, యూత్ సోషల్ మీడియా వారియర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించండి

**-బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు పర్యటించారు. కన్నాయిగూడెం మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నుంచి ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేగోని రాజు, తుపాకులగూడెం సర్పంచ్ సూర్య నారాయణ, ఆలం భాస్కర్ కాంగ్రెస్ నాయకులను ముఖ్య కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ..కెసిఆర్ పాలనలో తిరుగులేని అభివృద్ధి మరువలేని సంక్షేమం ఉందని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు చెప్పి మరోసారి మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని వాళ్ళ మాటలు విని మోసపోవద్దు అని అన్నారు. కార్యక్రమానికి ములుగు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, తుమ్మ మల్లారెడ్డి, తడూరి రఘు, కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సబ్బుల సమ్మయ్య, మండల నాయకులు కావిరి చిన్నికృష్ణ, పూజారి కిషోర్, మఠం వెంకటేష్, ఆలం రాంబాబు, పీరీల కేశవరావు, గోస్కులా రాం బాబు, కొలిపాక లక్ష్మినారాయణ, మండల యూత్ అధ్యక్షులు నరెడ్ల అశోక్ ఏటూర్ సర్పంచ్ సాగర్, తిప్పనపల్లి లక్ష్మయ్య, కావిరి నర్సింహారావు పాల్గొన్నారు.

## గుర్రంపేటలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక



**ములుగు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని గుర్రంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో సుమారు 200 మంది చేరినట్లు ఆ పార్టీ వర్గాలు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా, మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ భర్త గై అశోక్‌లు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బానోత్ శివ, సమ్మయ్య, కొర్ర లాలయ్య, రాజు, హథీరాం, రాజన్న, రాజారాం, రాము నాయక్, అరవింద్ నాయక్, అంగోత్ అఖిల్, బానోత్ చంటి, బుంటి, అజ్మీర ప్రమోద్, ప్రవీణ్, కొర్ర రాజు కుమార్, సాయి, నవీన్, రాజారాం, రాజేందర్, బాలు, అంగోత్ అనిల్, బానోత్ జవీన్, దూడపాక హరీష్, మిట్టపల్లి జోసెఫ్, సామర్ల రఘుపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు చంటి భద్రయ్య, ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, తడుక రవీందర్, సీనియర్ నాయకులు మార్క చేరాలు, జాటోత్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై విస్తృతప్రచారం



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

మంగళవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని బండ్ల పాడు గ్రామం, లింగాపూర్ గ్రామపంచాయితీలోని నందిపాడు గ్రామం సందర్శించి అక్కడి గిరిజన ప్రజల జీవన విధానం, వారియొక్క సమస్యలను తెలుసుకొని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని, కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వం పథకాల గురించి, ప్రభుత్వ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గుత్తికోయల గూడాల సందర్శన టీమ్ నాయకులు పులుసం పరుషోత్తం, జబ్బ సమ్మన్న, కావిరి సంతోష్ పాల్గొన్నారు.

## మండలాన్ని సస్యశ్యామలం చేస్తా

**- ఎమ్మెల్యే సీతక్క**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

కన్నాయిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. మండలానికి గోదావరి ద్వారా సాగునీరు అందించి రెండు పంటలే పండే విధంగా చర్యలు తీసుకుంటామని మండలాన్ని సస్యశ్యామలం చేస్తమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళ వారం సీతక్క కన్నాయిగూడెం మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో పర్యటించి హస్తం గుర్తుకే ఓటేయ్యాలని ప్రజలకు సూచించారు. భూపతిపూర్, గూరేవుల, ముప్పనపల్లి గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కన్నాయిగూడెం మండల కేంద్రంలో కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్సరపాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, జిల్లా నాయకుడు కటకం మల్లయ్య, అబ్బు రమేష్, తాటి రాజబాబు, బొల్లె భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలపై ప్రచారం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్ ఆధ్వర్యంలో తుక్కగూడలో జిరిగిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, జిల్లా అనుబంధ సంగాల నాయకుడు, మండల అనుబంధ సంఘాల నాయకులు, మండల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి చేసింది శూన్యం

**-ఎమ్మెల్యే సీతక్క గెలుపు ఖాయం**

**తాడ్వాయి ప్రభాతవార్త:**

ములుగులో ఎమ్మెల్యేగా సీతక్క భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని, జడ్పీ చైర్పర్సన్‌గా నాగజ్యోతి చేసిన అభివృద్ధి శూన్యం అని, ఓట్లప్పుడు మాత్రమే కపిపించడం తర్వాత కనిపించకపోవడం ఆమెకు అలవాటే అని ఊరట్టం మాజీ ఎంపీటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సొలం వెంకటేశ్వర్లు అన్నారు. అని అవగాహన లేని అమాయక బినామీలకు ఓట్లు వేయకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, మాజీ సర్పంచ్ కడారి రామస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నర్సయ్య, సీనియర్ నాయకులు కిరణ, శ్రీనివాస్, రాజయ్య, మల్లక్క, సరిత, నేతాజీ, స్వామి, లింగరావు, శేఖర్, సురేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## యూనీస్‌ను పరామర్శించిన లక్ష్మణ్‌బాబు

**మంగపేట అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ యూనీస్ బార్యా భద్రున్నీష ఇటీవలె మృతి చెందారు. వారి కుటుంబాన్ని మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు బంధు జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు ఆయన ఇంటికి వెళ్ళి ఆయన్ను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్‌రావు, వలీబాబా, శిద్దంశెట్టి వైకుంఠం, పీఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, అఫ్జల్ ఆయూబ్, పద్మారావు, అన్వర్, బాస్కర్, వెంకటేష్, కోట నర్సింహులు, బాస పుల్లయ్య, చిప్ప నర్సయ్య, గడిగాల లక్ష్మణ్, ఖలీల్, ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారంలో గంజాయి పట్టివేత

**ఇద్దరిపై కేసు నమోదు**

**ఏటూర్‌నాగారం అక్టోబర్ 31, ప్రభాతవార్త**



గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వారిని ఏటూర్‌నా గారం సిఐ రాజు ఆధీనంలోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా దొడ్ల, కొత్తూరు గ్రామాలకు చెందిన భూక్య మహేష్, ఇస్లావత్ లక్ష్మణ్ వీరు ఇద్దరూ ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాజ్గిరి నుండి ద్విచక్ర వాహనంపై దొడ్ల కొత్తూరు గ్రామానికి గంజాయిని తీసుకు వస్తున్న క్రమంలో పక్కా సమాచారం అందుకున్న ఏటూర్‌నాగారం పోలీసులు క్రాస్ రోడ్డులో ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద మంగళవారం ఉదయం తనిఖీలు చేస్తున్న క్రమంలో వాహనంలో 5కేజీల గంజాయి కనిపించడంతో వెంటనే వారిని పట్టుకుని గంజాయిని స్వాధీనం వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## బీఆర్ఎస్ కోడ్ ఉల్లంఘన

**మంగపేట అక్టోబర్ 31, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో అధికార పార్టీ నాయకులు యధేచ్ఛగా కోడ్ ఉల్లంఘిస్తున్నారు. మంగపేట మండలంలోని కమలాపురం, మంగపేట, మల్లూరు, రాజుపేట తదితర గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామాల్లోని ఇళ్ళ గోడలపై, ప్రధాన రహదారి వెంట గోడలపై బీఆర్ఎస్ నాయకులు రాత్రి వేళల్లో పెద్ద పెద్ద పోస్టర్‌లు అంటించారు. గ్రామస్తులు పిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన అధికారులు వాటిని పరిశీలించారు. అనుమతులు లేవని తెలియడంతో గ్రామ పంచాయితీ సిబ్బందితో వాటిని తొలగించారు. ఇంకా రోడ్ల ప్రక్కన, గ్రామంలో పెద్ద ఎత్తున పోస్టర్‌లు వెలిశాయి దీనితో అధికారులకు అధికార పార్టీల నాయకులు వేస్తున్న పోస్టర్‌లు తొలగించడం ఒక సవాల్‌గా మారింది. అనుమతులు లేకుండా రాజకీయలకు సంబందించిన పోస్టర్‌లు వేస్తే కేసు నమోదు చేయడం జరుగుతుందని ప్లైయింస్వాడ్ శరత్, మంగపేట ఎంపీడిఓ(కోడ్ఆఫ్‌కండక్ట్) శ్రీధర్‌లు హెచ్చరించారు.





# ఆశీర్వదించండి..అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

## ఎన్నికల ప్రచారానికి శంకర్‌నాయక్ శ్రీకారం

*గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

రాష్ట్రంలో బిఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు మరోసారి తమ ఓటు ద్వారా ఆశీర్వదించాలని తద్వారా మరింత అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని మానుకోట ఎమ్మెల్యే, ప్రస్తుత ఆ పార్టీ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ కోరారు. తన ఎన్నికల ప్రచారానికి మంగళవారం ఆయన గూడూరు మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామం నుండి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత భూపతిపేట, సీతానాగారం, వెంగంపేట, కోబల్‌తండా, దస్రుతండా, మర్రిమిట్ట, లైన్‌తండా గ్రామాల్లో పర్యటించి ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోమారు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రచార రథంపై నుండి ఆయన మాట్లాడుతూ ప్రజల మద్దతు పూర్తిగా బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. రైతు బంధు వద్దని, మూడు గంటల కరెంటు చాలని కపట ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ను తరిమికొట్టాలన్నారు. గిరిజన బిడ్డలను ఎద్దేవా చేస్తున్న ఆ పార్టీకి గిరిజనులు తమ సత్తా ఏమిటో చూపించాలన్నారు.



రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కొరకు పాటు పడిన కెసిఆర్‌నే తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మానుకోట అభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన తనకు కూడా మరోమారు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతానన్నారు. గూడూరు మండలానికి మంగళవారం విచ్చేసిన శంకర్‌నాయక్ ముందుగా పార్టీ నాయకులతో కలిసి గుంజేడు ముసలమ్మతల్లి ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించిన అనంతరం తన ప్రచారాన్ని కొనసాగించారు. పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు ఘన స్వాగతం పలికారు. పలువురు ఈ సందర్భంగా బిఆర్ఎస్‌పార్టీలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసింలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చల్లా గెలిస్తే హ్యాట్రిక్

**- పరకాలలో వరుసగా మూడు సార్లు గెలిచిన వారు లేరు**

**- రికార్డు సృష్టించాలనే ప్రయత్నంలో ఎమ్మెల్యే చల్లా**

*పరకాల- ప్రభాతవార్త:*

రాజకీయ చైతన్యం కలిగిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వరుసగా మూడోసారి విజయం సాధిస్తే చరిత్ర సృష్టించినట్లవుతుందని, నియోజకవర్గంలో ఇప్పటి వరకు రెండు సార్లకు మించి ఎమ్మెల్యేగా ఏ ఒక్కరు గెలవేలదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సమయం నుంచి ఇప్పటి వరకు రెండు సార్లు శాసన సభ్యులుగా చల్లా ధర్మారెడ్డి, ఒంటర్ జయపాల్, బొచ్చు సమ్మ య్యలు మాత్రమే విజయం సాధించారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి మరోసారి బరిలో ఉన్న చల్లా ధర్మారెడ్డి హ్యాట్రిక్ సాధించి మంత్రి పదవి పొందాలని ఉవ్విళ్లూరుతున్నారు. కాంగ్రెస్ నుంచి బరిలో ఉంటున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి ఈ ఎన్నికల్లో చావో రేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటంతో జిల్లలోనే పరకాల అసెంబ్లీ ఎన్నికల రసవత్తరంగా మారాయి. పార్టీల్లో ఉంటున్న చల్లా ధర్మారెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి ఇద్దరు కాంట్రాక్టర్‌లు కావడంతో జిల్లా ప్రజల దృష్టి పరకాలపై పడింది. బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోటి తీవ్రంగా ఉండటంతో బిజెపి అభ్యర్థి నుంచి ఎవరికి ముప్పు జరుగుతుందోనన్న ఆందోళన వారిలో కనిపిస్తుంది. 2014, 2018లో చల్లా ధర్మారెడ్డి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇలా ఇప్పటి వరకు రెండు సార్లకు మించి ఎమ్మెల్యే పదవి ఏ ఒక్కరికి వరించకపోవడంతో ఈ సారి మూడోసారి విజయం సాధించి పరకాల చరిత్ర తిరత రాయాలనే సంకల్పంతో దర్మారెడ్డి ముందుకు సాగుతున్నారు.



# వరంగల్ తూర్పులో మరోమారు కొండా మార్కు రాజకీయం

## వాడివేడిగా మారనున్న రాజకీయ పరిణామాలు

## కొండాతో హస్తం కలపనున్న బిఆర్ఎస్ కీలక నేత

## ఇదేబాటలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*




బిఆర్ఎస్ పార్టీ పెద్దల ఆశీస్సులు పొంది తనకంటూ ఎందరినో అభిమానులను సంపాదించుకున్న వ్యక్తిగా ఎదిగి నియోజకవర్గంలో రాజకీయాలను మలుపు తిప్పే శక్తిగా ఎదిగిన బిఆర్ఎస్ కీలక నేత గోపాల్ నవీన్‌రాజు. ముఖ్యంగా బిఆర్ఎస్‌లోని అగ్రనాయకుల అండదండలు ఉన్నప్పటికీ తూర్పు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు తనకు సరైన గుర్తింపు ఇవ్వకపోడం వలన తనను ఎంతగానో ఆదరించి రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిన మాజీ ఎమ్మెల్సీ కొండా దంపతుల గూటికి చేరనున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్ పార్టీ కోసం ఓ శక్తిగా ప్రజాప్రతినిధులకు అండగా నిలిచిన ఆయన గతంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదిరించి యూత్ ఫాలోవర్‌గా నిలిచి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ఓ లీడర్‌గా ఎదిగి ఇంతింతూ వటుడింతై అన్నట్టు ప్రజాభిమానాలతో ఎదిగిన గోపాలుడు 'హస్తం' అందుకుని తూర్పులో కాంగ్రెస్ పార్టీ అభ్యరిథని భారీ మెజార్టీతో గెలిస్తానని ధీమాతో ఉన్నట్టు సమాచారం. ఎమ్మెల్యే నరేందర్‌కు కొంతమంది కార్పొరేటర్లకు మధ్య ఉన్న విబేధాల కారణంగా ఎమ్మెల్యే టిక్కెట్ నరేందర్‌కు మళ్లీ కేటాయించినట్లయితే బిఆర్ఎస్‌ను వీడే ఆలోచనలో పడ్డారని, నేడు అదే దారిలో కొందరు బిఆర్ఎస్ కార్పొరేటర్లు, మైనార్టీ ముఖ్య నాయకుడు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా కొండా దంపతులకు దగ్గరయ్యే ప్రయత్నాలు కొంతకాలంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అభిమానులతో బిజీబిజీగా గడుపుతూ తనదైన శైలిలో ఎన్నో వ్యూహాలు రచిస్తున్నారు. ఆ కోవలోనే బిఆర్ఎస్ యువ నాయకుడు గోపాల్ నవీన్‌రాజ్ అతి త్వరలోనే కొండా దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటాడని గట్టి ఊహాగానాలు తూర్పు నాయకుల మధ్య గుసగుసలు వినబడుతున్నాయి. అంతేకాకుండా ఈ యువనేత దాదాపు మూడు అసెంబ్లీ స్థానాల్లో చక్రం తిప్పనున్నాడని కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతున్నాయి. గోపాలుడి రాక, కొండా మురళీధర్‌రావు మార్క్ రాజకీయం ముఖ్యంగా బిజెపి అభ్యర్థిపై ఆ పార్టీ నాయకుల అసమ్మతి సెగతో వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నటుగా ఊహాగానాలు వినపబడుతున్నాయి



# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు టెక్నికల్ అఫీషియల్‌గా వీరస్వామి

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జూడో పోటీలకు టెక్నికల్ అఫీషియల్‌గా ఖిలా వరంగల్ మండలం రంగశయిపేట కు చెందిన గొల్లపల్లి వీరస్వామిని నియమించినట్లు స్కూల్ గేమ్స్ ఫెమరేన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కామ్రేడ్డి తెలిపారు. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ కెమిస్ట్రీ భవన్ లో నవంబర్ ఒకటో తేరీ నుండి మూడో తేదీ వరకు నిర్వహించే 14 బాల బాలికల జూడక్ష రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరస్వామి కి క్రీడా పోటీల టెక్నికల్ అఫీషియల్ గా నియామకానికి సహకరించిన జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి కైలాస్ యాదవ్ కు వీరస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రామప్పను సందర్శించిన ఎమ్మెల్సీ గోపీనాథ్ రెడ్డి

## స్వాగతించిన ములుగు బిజెపి నాయకులు

*ములుగు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*




యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బెంగుళూరు కు చెందిన ఎమ్మెల్సీ ఎస్ఎస్ గోపీనాథ్ రెడ్డి మంగళవారం సందర్శించారు. వెంకటాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కారుపోతుల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామప్ప దేవాలయంలోని అబ్బుర పరిచే శిల్ప కళా సంపదను తిలకించి ఆశ్చరువునొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎస్ఎస్ గోపీనాథ్ మాట్లాడుతూ రామప్ప దేవాలయానికి నరేంద్ర మోడీ యునెస్కో గుర్తింపు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా కు గిరిజన యూనివర్సిటీ ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్, బిజెపి నాయకులు కృష్ణాకర్, భూక్య రాజ్ కుమార్, రవీంద్రాచారి, మండల వెంకట రమణారెడ్డి, తక్కళ్లపల్లి సుమన్ రావు, కొత్త వీరస్వామి, కాసర్ల సురేష్, నాగేశ్వర్ రావు, ప్రవీణ్ రావు, దాసరి రాజు, బుడిమే రాజు, తెరబోయిన రమేష్ పాల్గొన్నారు.

# వెలిసిన కరపత్రాలు పోలీసుల సృష్టే

## మావోయిస్టు ఏరియా కార్యదర్శి సుధకర్ పేరిట లేఖ

*వెంకటాపురం(నూగూరు),అక్టోబర్31,ప్రభాతవార్త:*



వెంకటాపురం, వాజేడు మవోయిస్టు ఏరియ కార్యదర్శి సుధకర్ పేరిట సోషల్ మీడియా వేధికగా మంగళ వారం నాడు లేఖ విడుదల అయింది అందులో ఈమద్య ప్రజా సంఘాల పేరుతో వెలిసిన కరపత్రాలు పోలీసుల సృష్టే అని ఆదివాసీ సంఘాల పేరుతో వారే వేస్తున్నారు అని ఇది సాదరణ ప్రజలకి కూడా తెలుసు అని ఇటువంటి దుష్ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దు అని ఒకవేళ ప్రజాసంఘాలు ఉంటే ప్రజాసమస్యలు ఎందుకు పట్టించుకోవట్లేదు ప్రజలు పోలీస్‌స్టేషన్‌కి వెళ్తే కమీషన్‌లు అడిగి రోజుల తరబడి స్టేషన్ చూట్టూ తిప్పించు కుంటున్నారు అని ఈవిషయంపై అదివాసీ ప్రజా సంఘాలు ఎందుకు పట్టించుకోవట్లేదో అలాగే అమాయకుల మీద కేసులు పెట్టి మానసికంగా వేదిస్తుంటే ఇటువంటి వాటిని ఈ ఆదివాసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని పోలీసుల దృష్ప్రాచారాన్ని ఖండించాలని జల్ జంగల్ జమీన్ అధికారంకోసం పోరాడండి అని నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గం అని విప్లవం లేకుండా ఎమి లేదని అలేఖలో పేర్కొన్నారు.

# వివిధ పార్టీల నుండి 200 మంది బిఆర్ఎస్‌లో చేరిక

## గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి

*ములుగు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని పాల్సాబ్ పల్లి లో వివిధ రాజ కీయ పార్టీల నుండి సుమారు 200 మంది నాయ కులు, కార్యకర్తలు తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి ఆధ్వ ర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారిని సతీష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, దొడ్డపల్లి రఘుపతి, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, సోషల్ మీడియా ఇంచార్జి నాజర్, నాయకులు గరిగె రఘు, మహిళా నాయకురాలు లక్ష్మీ, ఎంపిటీసీ సమ్మయ్య, మైనార్టీ నాయకులు యూనిస్, అజార్, రాజా హుస్సేన్, దూడబోయిన శ్రీనివాస్, నగేష్, ఓదెలు, శరత్, మహేందర్, యశ వ్వంత్, రాజు, మేరుగు సంతోష్, మంకిటి పూర్ణ పాల్గొన్నారు.

# భారతదేశం ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయి పటేల్

**..బిజెపి నేతల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**

*వరంగల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

భారతదేశపు ఉక్కు మనిషిగా తనకంటూ ప్రత్యేక శైలిని సర్ధార్ వల్లభ్ భాయి పటేల్ ఏర్పాటు చేసున్నాడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం అయన జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పులోని సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి బిజెపి నేతలు మాజీ మేయర్ టి.రాజేశ్వర్ రావు, వన్నాల వెంకటరమణలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవేరిభాయ్, లాడ్ భాయి దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించారు. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే



కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతరేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారత దేశములో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్ల భాయ్ పటేల్‌కే దక్కుతుంది. దేశంలో జరుగు తున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో పాలుపంచుకున్నాడు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు. స్వాతంత్ర్యానంతరం కేంద్ర మంత్రిమండలిలో హోంశాఖ మంత్రి, భారత ఉప ప్రధాన మంత్రిగా బాధ్యతలను నిర్వహించి దేశ విభజన అనంతరం అనేక ప్రాంతా లలో జరిగిన అల్లర్లను చాక చక్యంతో అణచివేసి నెహ్రూ మంత్రి మండలిలో ఉన్ననూ అనేక విషయాలలో నెహ్రూతో విభేదించి విజయం సాధించాడు. ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, మార్టిన్ లూథర్, మైదం వీరాస్వామి, సింగారపు సుజాత, మాచర్ల దీన్ దయాల్ తూర్పు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశీస్సులే నా విజయానికి మలుపు

**మళ్లీ మీకు సేవచేసే భాగ్యాన్ని కలిగించండి**

**కార్పొరేటర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే నన్నపునేని**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు శాసన సభ్యునిగా మీకు సేవలందించే భాగ్యాన్ని కలిగించారు. మీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసిఆర్ రెండోసారి అవకాశం కల్పించారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మళ్లీ మీ ఆశీర్వాదం కోసం వచ్చాను అంటూ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వ్యవసాయ మార్కెట్‌లోని వ్యాపారస్తుల సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్, హమాలీలు, దడువాయిలు, గుమ్మస్తాలు, ఎడ్లమోత కార్మికులు, చాటకూలీ మహిలలు, కార్మికులు, మహిళా కార్మికులు ప్రతి ఒక్కరూ తనకు మద్దతుగా నిలిచి తనను ఆశీర్వదించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. మీ ఆశీర్వాదాన్ని గుర్తుంచుకుని నేడు మళ్లీ మరింత సేవ చేసుకునే భాగ్యాన్ని రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించాలని కోరారు. భవిష్యత్‌లో మీ ఆశలు, ఆశయాలను అనుగుణంగా పని చేస్తానని కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రచారాన్ని మ్ముమరం చేశారు. ప్రచారంలో భాగంగా ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ ఎనమాములలో



ప్రచారం ముమ్మరం చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్, హమాలీలు, దడువాయిలు, గుమ్మస్తా కార్మికులు, పత్తి. మిర్చి వ్యాపారులు, చాటకూలి మహిళలు, ఇతర కార్మికులతో ఎమ్మెల్యే సమావేశమై ఓటును అభ్యర్థించారు. మార్కెట్‌లో



కలియ తిరుగుతూ ప్రజలను, కార్మికులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పత్తిబస్తాలు కుట్టారు, హోటల్‌లో ఛాయ్ చేసి అందరికి ఇచ్చి ఆకట్టుకున్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా ఉన్నానన్నారు. మరోమారు తనను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.

**కార్పొరేటర్‌కు ఎమ్మెల్యే పరామర్శ**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ ఇటీవల అనారోగ్యంతో యశోద హస్పిటల్‌లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసు కుంటు న్నారు. ఈ సందర్భంగా రాంకీలోని ఆయన వాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# పేద బడుగు బలహీణ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ

**-నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*

రాష్ట్రంలో పేద, బడుగు, బలహీణ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని హన్మకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వసత్వుల ధరలు విపరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మానువుల నడ్డి విరుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌక ధరల దుకాణంలో 11 రకాల సరుకులు ఇచ్చినం



నేడు ఈ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమే ఇస్తున్నారన్నారు. దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చిన అందుకుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి ఉన్నత చదువులు చదువుకోవటానికి అవకాశం కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మనం కలలుగన్న తెలంగాణ సాకారంనికై కాంగ్రెస్‌కు ఓటెయ్యండన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇద్దామన్నారు. మనం కలలుగనున్న తెలంగాణ సాకారం కావడానికి హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజయ్ జాగిర్దార్, సయిండ్ల శ్రీకాంత్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, తోట పవన్, మంద రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ మొరం దందా

**..ఒక టిప్పర్, జెసిబి సీజ్: ఎస్సై హరిత**

*వేలేరు అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

మండలంలోని మల్లికుదుర్ల గ్రామ శివారు గట్టుమల్లన్న గుట్ట సమీపంలో అక్రమంగా మొరం తరలిస్తున్న ఒక టిప్పర్, జెసిబినీ పట్టుకొని సీజ్ చెయ్యడం జరిగిందని వేలేరు ఎస్సైడి హరిత తెలిపారు. ఈ సందర్భంగ ఎస్సై వివరాలు తెలుపుతూ సోమవారం రాత్రి అక్రమంగా మొరం తరలిస్తున్న ఒక టిప్పర్, జెసిబి ని గుర్తించి వాటి డ్రైవర్లు ధర్మసాగర్ మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన కురుసపల్లి సుమన్ (28) తండ్రి



కొమురయ్య, చిలప్పూర్ మండలం కొస్టాజీగూడెం గ్రామానికి చెందిన మరుపాక శేఖర్ (30) తండ్రి సమ్మయ్య, టిప్పర్ యజమాని కోతుల యాకయ్య లమీద కేసు నమోదు చేసి వాహనలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# వరంగల్ వార్త

## పత్తి పంటలపై క్షేత్ర స్థాయి పరిశీలన

**..శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న**

*ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్*



కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు శాస్త్రవేత్త బృద్ధం ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా గీసుకొండ మండలం లోని అనంతరం గ్రామంలో అదిక సాంద్రత సాగు చేసే ప్రత్తి పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం విస్తరణ అధికారి ఉష దయాళ్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.రాజన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రైతులు అదిక సాంద్రత పద్దతిలో ప్రత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు తగ్గి ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు. అదిక సాంద్రతలో ప్రత్తి సాగు చేయడం వలన గులాబీ రంగు పురుగు ఉద్రుతి నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ పద్దతిలో పంట కాలం తక్కువగా ఉంటుంది రైతులు ప్రత్తి పంటను తీసివేసీ ఈ ఇతర పంటను వేసుకోవడం వలన ఇతర ఆదాయం పొందవచ్చునని దీని వలన రైతు ఆదాయం పెరుగుతుందని, పంట మార్పిడి కూడా అవుతుందని తెలిపారు. అనంతరం డా.సౌమ్య, డా.రాజు, జాతీయ ఆహార భద్రత సంస్థ కన్సల్టెంట్ సారంగం రైతులు అడిగా ప్రశ్నలకు సమాధానాలు అందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు విత్తన సంస్థ టెర్రిటరీ మేనేజర్ మురళి, నాగ రాజు, నర్సింహులు ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవి విరమణ సహజం

**బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా పదవి విరమణ సహజమని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. బల్దియాలో ముఖ్య ఆరోగ్యాధికారి వద్ద ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్)గా విధులు నిర్వహించిన సామరాతి ప్రమీల పదవి విరమణ సందర్భంగా జెఏసి ఆధ్వర్యంలో కౌన్సిల్‌హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై ఉద్యోగిని శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, జెఏసి అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజుతో పాటు బోట్ల భిక్షపతి, రాజారపు భాస్కర్, బాకం సంతోష్, బోట్ల రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో కొండేటి శ్రీధర్ పర్యటన

*హసన్‌పర్తి అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే అభ్యర్ధి కొండేటి శ్రీధర్ మంగళవారం హసన్‌పర్తి మండలంలో సుడిగాలి పర్యటనా ప్రచారంలో భాగంగా అనంత సాగర్, జయగిరి, గంటూర్ పల్లి, సూధనపల్లి, మల్లారెడ్డి పల్లి తదితర గ్రామాల లో పర్యటించారు. ఏ గ్రామానికి వెళ్లినా కొండేటి శ్రీధర్ పై ప్రజల ఆశీర్వాదం ఉంటుందని బిజెపి నాయకులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ ప్రచారంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ జెడ్పిటీసి పోతరాజు ప్రభాకర్ తదితర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# క్రీస్తుజ్యోతి కళాశాలలో ట్రాయ్ వారి ఆధ్వర్యంలో అవుట్రీచ్ సదస్సు

*జనగామ టౌన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం టెలికమ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వారి ఆధ్వర్యంలో సంస్థ 25సంవత్సరాల ప్రస్థానానికి ప్రతీకగా వినియోగదారుల అవుట్రీచ్ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన ఎస్ఆర్‌వో, ట్రాయ్ ఆర్‌వో సిహెచ్.భిక్షమ్ అధ్యక్షత వహించగా గౌరవ అతిథిగా హైదరాబాద్‌కుచెందిన ఐటీఎస్, జాంట్ అడ్వయిజర్, ట్రాయ్ ఆర్‌వో కెవి.సురేష్‌బాబు మాట్లాడుతూ మనం ప్రతీరోజు ఉపయోగిస్తున్న మొబైల్‌ఫోన్‌లలో గల ప్రత్యేకతలు, వినియోగమునకు సంబంధించిన డీఎన్‌డి, స్పీడ్, 3జి, 4జి అండ్ 5జీ ల గురించిన అవగాహనను సదస్సులో పాల్గొన్నవారికి వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్‌కు చెందిన ఐటీఎస్, అడ్వయిజర్, ట్రాయ్ ఆర్‌వో బి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ దేశంలో ఆదాయం ఉత్పత్తి చేయడంలో రెండవస్థానంలో ఉందని విశ్లేషించారు. ఈసందర్భంగా ఆయన తమ సంస్థ యొక్క ప్రణాళికలను అనగా ప్రస్తుతం ఉన్న పీసీఓలు ఇప్పటి నుంచి పీడీఓ(పబ్లిక్ డాటా ఆఫీస్)లుగా రూపుదిద్దుకుంటాయని తెలిపారు. అనంతరం ఐటీఎస్, డీడీజీ(సెక్యూరిటి), డీఓటి,




ఎపీఎల్ఎస్ఏ వై.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సైబర్‌నేరాలు ఎలా జరుగుతాయో వాటిని ఏవిధంగా గ్రహించి అరికట్టగలమో తమ సంస్థ ద్వారా "డిజిటల్ ఫ్రాడ్స్ త్రూ స్పామ్స్ అండ్ సేఫ్టీ లైన్ ఇన్ ఎవార్‌నెస్" అను ప్రజంటేషన్‌ను ఇచ్చారు. క్రీస్తుజ్యోతి కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈసదస్సును తమ కళాశాలలో నిర్వహించి తమ విద్యార్థులకు అవగామన కల్పించినందుకు గాను ట్రాయ్ సంస్థను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వసంస్థలు ఇటువంటి సదస్సులు నిర్వహించడం ప్రజలలో అవగాహన అందించడం హర్షణీయమని, విద్యార్థులకు ఉత్తేజమని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సీజెఐటీఎస్ కళాశాల నుంచి సుమారు 150మంది విద్యార్థులు నమోదు చేసుకొనగా, అధ్యాపకులు, సీఓజీ తెలంగాణ సర్కిల్‌కు సంబంధించిన డి.ప్రభాకర్‌రావు, సొసైటీ ఫర్ హెల్త్ యండ్ అగ్రికల్చరల్ ఇన్‌రూరల్ ఎన్విరాన్‌మెంట్ (ఎస్‌హెచ్ఏఆర్ఈ) కె.శోభారాణి, శ్రీధరణి వాలెంటర్ ఆర్గనైజేషన్, హెచ్.దయానంద్, పోవర్టీ ఎలిమినేసన్ అండ్ కమ్యూనిటీ ఎంపవర్‌మెంట్ ఫోరం వారు, టీఎస్‌పీఎస్ తెలంగాణ సర్కిల్‌కు సంబంధించిన డానియేల్ ఎయిర్‌టెల్, విజయభాస్కర్‌రెడ్డి డీజీఎం, బీఎస్ఎన్ఎల్, భానుప్రకాష్ జేఎవో, ఏవీకె.నాయుడు వీఐఎల్ పాల్గొనగా, కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ జి.రామారావు కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

**-జనగామ రూపురేఖలు మారుస్తా**

**-ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ, అక్టోబరు 31 ప్రభాతవార్త :*



ఒక్క అవకాశం ఇచ్చి చూడండి జనగామ రూపురేఖలు పూర్తిస్థాయిలో మార్చేసి అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటువేసి తనకు అవకాశం కల్పించాలని ఓటర్లను ప్రాధేయపడ్డారు. ఒక్క అవకాశం ఇస్తే ఐదేళ్లపాటు మీకు సేవ చేసుకుంటానని, మీరు వేసే ఓటు పై జనగామ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్లు అరవింద్‌రెడ్డి, సమద్, దయాకర్‌తోపాటు జనగామ మీడియా ఇన్‌చార్జి బండ యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులే ఎర్రబెల్లిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తారు

*దేవరుప్పుల, అక్టోబరు 31 ప్రభాతవార్త :*



మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ పిలుపు మేరకు గ్రామ ఇన్‌చార్జి కొత్త జలేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధరావత్ తండాలో రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయన్న అధిక మెజార్టీతో లక్ష్యంగా బూత్ కమిటీ వేశారు. ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులకు సూచనలు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ తండా గ్రామ ఇన్‌చార్జి కొత్త జలంధర్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు కార్యదర్శి గ్రామసర్పంచ్ ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో భారీగా చేరికలు

*చిల్పూర్, అక్టోబరు 31 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామం నుంచి చిల్పూర్ మండల ఇన్‌చార్జి కేశిరెడ్డి లక్ష్మణ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి అధిక సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కొమ్మురాజుల మైసయ్య, కొమ్మురాజుల సమ్మయ్య, కొమురయ్య, యాదగిరి, రాజయ్య, వల్లపు వెంకటయ్య, యాదగిరి, శివరాత్రి రవి, కొమ్మురాజుల వెంకటేశ్, తిరుపతి, రాజు, నాగరాజు, రాజు, హరీష్ ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి**

*జఫర్‌గడ్, అక్టోబరు 31 ప్రభాతవార్త :*



నియోజకవర్గ అభివృద్ధికోసం తాను కృషిచేస్తానని, నా ప్రధాన ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రాఘునాథపల్లి, కూనూరు, ఉప్పుగల్, తమ్మడపల్లి ఐ తిమ్మంపేట గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల్లో రోడ్లు, మహిళలకు కమ్యూనిటీ హాళ్లు మంజూరు చేస్తానన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రం సాధించిన తరువాత సీఎంగా పదేళ్లపరిపాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఇక్కడ అమలు చేశారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అంధకారం ఏర్పడుతుందన్నారు. ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి మూడవసారి అధికారం కట్టబెట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు అన్నం బ్రహ్మారెడ్డి, పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీపీ రడప సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్‌లు కుమార్, శ్రీదేవి, పెద్దిరెడ్డి,అనిత, సుధాకర్, బాబు, సువర్ణ, అయోధ్య, మల్లేశ్, రాజేషినాయక్, జైపాల్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయుసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*దేవరుప్పుల, అక్టోబరు 31 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో దొడ్డికొమురయ్యస్మారక భవనంలో ఏఐటీయుసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జీడి నరసింహ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య పాల్గొన్నారు. ఏఐటీయుసీ హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి పైండ్ల సుధాకర్, మేడబోయిన భిక్షపతి, వానకొండయ్య, బెజుగం ఎల్లయ్య, మైనాల అశోక్, పడమటింటి కుమార్, మైనాల సుధాకర్ పాల్గొన్నారు.

## ఇంటింటికి సంకల్పయాత్రలో యశస్వినిరెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కొడకండ్ల మండలపరిధిలోని జీబీతండా, హక్యాతండా గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినిరెడ్డి కి గ్రామాల ప్రజలు తమ సమస్యల గోడును వెల్లబోసుకున్నారు. నాయకులు ఇప్పటివరకు ఏమీ పట్టించుకోలేదని, సరైన రోడ్లు లేవని, ఇండ్లు కట్టలేదని, విద్యార్థులకు సరైన వసతులు లేవని, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించాలని కోరారు. కేసీఆర్ ప్రతీ రంగాన్ని దోచుకోవడం తప్ప సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. అనంతరం యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడగానే సమస్యలు తీరుస్తానని, మిగిలిన పనులను పునరుద్ధరణకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎర్రబెల్లి దయాకర్‌రావును పాలకుర్తి ప్రజలు తిరిగి పర్వతగిరికి పంపించాలని కోరారు. నియోజకవర్గంలో భూకబ్జాలకు, అరాచకాలకు పాల్పడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం కేసులు పెట్టిస్తూ హింసిస్తున్నారని, ఇప్పుడు పాలకుర్తి ప్రజలు ఓటుతో బుద్దిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని హితవుపలికారు. కాంగ్రెస్‌పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, గెలిచిన తరువాత వచ్చే జీతం నియోజకవర్గ ప్రజలకు ఖర్చుపెడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

-కొడకండ్లలో..:

కొడకండ్ల మండలకేంద్రంలోని పట్టణ వడ్డేర కాలని, జీబీతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండలపార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, హనుమాండ్ల ఝాన్సీ, యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్‌పార్టీనాయకులు, కార్యకర్తలు, వడ్డెరకులస్తులు పాల్గొన్నారు.



# అమలుకాని హామీలతో ప్రజలను మోసంచేస్తున్న కేసీఆర్

**-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి**



*బచ్చన్నపేట, అక్టోబరు 31 ప్రభాతవార్త :* అమలుకాని హామీలతో కేసీఆర్ ప్రజలను మోసంచేస్తున్నాడని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జనగామ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యేఅభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని శ్రీమ్రాగార్డెన్‌లో మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. అనంతరం నిర్వహించిన ప్రచారంలో భాగంగా పలు వీధులగుండా భారీ ర్యాలీ నిర్వహించి మండలంలోని ప్రధాన చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గానికి స్థానికేతరులైన ముత్తిరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని అసెంబ్లీ ఎన్నికల్లో వారిని తరిమికొట్టాలన్నారు. ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రంలో ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తే సీఎం కేసీఆర్ ఆ నిధులు కాళేశ్వరంకు మళ్లించారని ఆరోపించారు. మోడీ నాయకత్వంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను తీసుకొస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ప్రధాని మోడీదేనన్నారు. రాష్ట్రంలో రోడ్లు, శ్మశానవాటికలు, రైతువేదికలను, ఆయుష్మాన్ భారత్, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మోదీ నాయకత్వంలో జనగామ నియోజకవర్గంలోపోటీ చేస్తున్న కమలం పువ్వుకు ఓటువేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడినడ, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కోకన్వీనర్ లక్ష్మారెడ్డి, కార్యదర్శి విజయలక్ష్మీ, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడురొండ్ల పరమేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దొంతుల చంద్రమౌళి, జిల్లా నాయకులు కూరెళ్లవెంకట్‌రెడ్డి, పాక్స్‌చైర్మన్ బేజాడి సిద్దులు, జూకంటి గణేష్, బంగారు మహేష్, పెండెం నాగేష్, చిమ్ముల నరేందర్‌రెడ్డి, రావుల శ్రీకాంత్‌రెడ్డి, పోతుల వెంకటేష్, దేవరాయ ఎల్లయ్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**

*జఫర్‌గఢ్, అక్టోబరు 31 ప్రభాతవార్త :*



బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌పార్టీని ప్రజలు మరువద్దని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, ఓబులాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రచారం నిర్వహించి రచ్చబండ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్‌పార్టీ జెండా ఎజెంగా గురించి ప్రజలకు వివరించారు. పల్లెప్రతీ గ్రామం ఒకటేనిర్ణయంతో ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ మండల ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్‌చైర్మన్ బిక్షపతి, మండలపార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య, మైనార్టీ నాయకులు ముక్తార్ అలీ, యూత్‌నియోజకవర్గ నాయకులు తాటికాయల రాజేందర్, రాజ్‌కుమార్, కలకోట అనిల్, నీలంరాజయ్య, సుధాకర్, మాదారపు రజిత, యాకయ్య, బానోతు భాస్కర్, సంధ్యా,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కడియంశ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని రైతుబంధు సమితి జిల్లాసభ్యులు మారజోడు రాంబాబు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం, గబ్బెట గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని ప్రచారం నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ప్రతిపక్షాలను ఎత్తులను చిత్తుచేయాలన్నారు. లక్ష ఓట్ల మెజార్టీ ధ్యేయంగా ప్రతీ కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని కోరారు.నవంబరు 2న కడియం శ్రీహరిప్రచారం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వారాల రమేష్, నామాల బుచ్చయ్య, శ్రీనివాసన, రంగు అంజయ్య, చిట్యాల యాకయ్య, పొన్నం జనార్ధన్, వెంపల భాస్కర్‌రెడినడ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్‌రావడం పట్ల టీడీపీశ్రేణుల హర్షం

*రఘునాథపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త :* టీడీజీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టై 53రోజులు జైల్లో ఉండగా మంగళవారంకోర్టు నుంచి మధ్యంతర బోయిల్ రావడంతో మండలకేంద్రంలోని అండర్‌పాస్ వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి కొంగరి నర్సింగరావు, రాష్ట్రనాయకులు ఎడ్ల మల్లేశం, ఉమ్మగోని నర్సయ్య, మహ్మద్ జాంగీర్, అడ్డూరి శ్రీనివాస్, ఈర్యనాయక్, నక్కిర్తిసత్తయ్య, రావాకశ్రీనివాస్, దొమ్మాటి వెంకటేష్, రవి, యాదగిరి, మధుసూదన్, సుమన్, మోహిన్ పాల్గొన్నారు.



## మేము సైతం మంత్రి ఎర్రబెల్లి బాటలో

*దేవరుప్పుల, అక్టోబరు 31 ప్రభాతవార్త :*



మండలంలోని దేవరుప్పుల గ్రామపంచాయతీకి చెందిన దాదాసాహెబ్ కాలనీలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు కలిసి దాదా సాహెబ్ కాలనీ వాసులతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావుకు పూర్తి మద్దతు పలికి అధిక మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈదునూరి రమాదేవి, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, వెంకటేశ్వర్లు, కిష్టయ్య, అబ్బయ్య, కమల్,నాగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**- కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*తరిగొప్పుల, అక్టోబరు 31 ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమమైన సుస్థిర పాలన రావాలంటే అది కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం అని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పోతారం, అక్కరాజుపల్లి, మరియాపురం, నర్సాపూర్, అబ్దుల్‌నాగారం, తరిగొప్పుల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి కొమ్మూరికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడచూసినా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదన్నారు. దానికి నిదర్శనం గతంలో కాంగ్రెస్‌పార్టీ ఒకే సంతకంతో రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, దేవాదుల ఎత్తిపోతల పథకం లాంటి సంక్షేమాలన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన ప్రత్యేక



రాష్ట్రం తెలంగాణలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రజలను మోసంచేసి గద్దెక్కిన కేసీఆర్ విచ్చలవిడిగా మద్యం ఏరులై పారేలా చేసియువత భవిష్యత్‌నునాశనం చేశారన్నారు. జనగామ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ప్రజలు ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలువేరు సంపత్, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి, శ్రావణ్‌రెడ్డి, బృంగి శివకుమార్, పింగిలి ఇంద్రారెడినడ, అర్జుల అరుణ్‌రెడ్డి, ముడావత్ సంపత్‌నాయక్, గోరంతల వీరన్న, గంగం నర్సింహారెడ్డి, కత్తుల సాయిరెడ్డి, మంద చంద్రయ్య, గాదెపాక శ్రీనివాస్, రాజు, దామెర లూకా తదితరులు పాల్గొన్నారు.

## కడియం గెలుపొందాలని సమ్మక్క సారలమ్మలకు పూజలు

*రఘునాథపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త :* నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్ మంగళవారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆయన పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి దేవతలకు ప్రత్యేకపూజలు చేసి కడియం శ్రీహరి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందాలని అమ్మవార్లను కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముసిపట్ల అశోక్, దుబ్బాక హరీష్,హరినాథ్, అన్వేష్, పేర్నె లెనిన్, బర్లాకానిప్రశాంత్, కరిమికొండ నాగరాజు, దుబ్బాక బన్నీ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఇద్దరు గండ్రలు దొంగలే

## బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజక వర్గంలో ఇద్దరు గండ్రలు దొంగలే అని, నియోజక వర్గంను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం పట్టణ అధ్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే జిల్లాకు రైల్వే లైను తెప్పిస్తామని వెల్లడించారు. సింగరేణి, జెన్‌కో కుటుంబాల నిరుద్యోగ యువత కోసం మైనింగ్, ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదంలో లారీల మూలంగా పలువురు చనిపోతున్నందున రేగొండ మండల కేంద్రంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద వారికి అందేవిధంగా చర్యలు తీసుకుంటామని, భూపాలపల్లి నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, నాయకులు బట్టు రవి, ఉనుకొండ రామక్రిష్ణ, మండల రఘునాధరెడ్డి, దొంగల కుమార్, ఇచ్చంతల విష్ణు, తుమ్మేటి రాంరెడ్డి, జోడు కృష్ణ, కోరే సుధాకర్, మామిడి పవన్, ఊరేటి మునేందర్‌రెడ్డి, చీర్ల అశోక్‌రెడ్డి, వడగంటి పురుషోత్తం, భూక్య భాగ్య, బూర పద్మ, రేగూరి సురేష్, బోరం రాజయ్య, వీరబాబు, నాంపల్లి కుమార్, ఒరుగంటి భగవాన్, బుర్ర సాయిగౌడ్, బానోత్ వెంకట్, పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్మికునికి ఏఐటియుసి సన్మానం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని కార్మికుడు గండు కృష్ణ ఉద్యోగ విరమణ చేయగా ఏఐటియుసి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గండు కృష్ణ కుటుంబ సభ్యులను ఏఐటియుసి నాయకులు ఆసీఫ్‌పాష, ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి శాలువా కప్పి సన్మానం చేసి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగ రమేష్, రాయమల్లు, సిహెచ్ తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, మల్లికార్జున్‌రావు, కుమారస్వామి, సత్తి, నాగేంద్రబాబు, కే శ్రీనివాసరావు, రాజు, వీరన్న, సిహెచ్ రామచంద్ర, టి రమేష్, యు చంద్రయ్య, కేశవులు పాల్గొన్నారు.

## కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, కార్పోరేట్లకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తున్నాయని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ ఆరోపించారు. ఏఐటియుసి 104వ దినోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని కోమురయ్య భవన్‌లో పతాకంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31లో ఏఐటియుసి ముంబాయిలో ఆవిర్భవించి, దేశానికి స్వాతంత్రం రావాలని ఎన్నో పోరాటాలు చేయటం జరిగిందని అన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో ఏఐటియుసి ముందున్నదని, త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి మార్చటం జరిగిందని, ఇప్పటికైన కేంద్రం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మోటపలుకుల రమేష్, నాయకులు కొరిమి సుగుణ, కుడుదుల వెంకటేష్, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగికి సన్మానం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఆర్టీసి డిపోలో డిప్యూటి సూపరెండెంట్‌గా పనిచేస్తున్న కే సదయ్య మంగళవారం పదవి విరమణ చేయగా తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సదయ్య దంపతులను శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఓసీపీ3లో కార్మిక కుటుంబానికి సన్మానం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన భగవాన్‌దాస్ కుటుంబాన్ని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సన్మానం చేయగా సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంను సాధించుటకు గని కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు సైతం లాభాల్లో వాటాతో పాటు పెన్షన్ పెంచాలని ఈ సందర్భంగా కోరారు.

## పట్టణంలో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డులో కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ ఆద్వర్యంలో మంగళవారం గడపగడపకు బిఆర్ఎస్ నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ మెనిఫెస్టోలో పెట్టిన పథకాల గురించి వివరిస్తూ గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సామంతుల రాజయ్య, భాస్కర్ సత్యనారాయణ, రమేష్, సాయి, చంద్రగిరి ఆదిత్య, గుడికందుల అనిత, కవిత, పుల్వాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలో వార్డు అధ్యక్షులు నాగుల రాజిరెడ్డి ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ఎన్నికల మెనిఫెస్టోను ఓటర్లకు అందజేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు వస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవి అశోక్, సాబీర్‌ఖాన్, వేముల రాజమొగిలి, సంఘం దుర్గయ్య, మిరియాల శ్రీనువాస్, మురళి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 22వ వార్డులో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వార్డు అధ్యక్షులు కటుకోజ్వల రాజు, నాయకులు బుర్ర కుమారస్వామి, బుర్ర సదానందం, చంద్రమౌళి, రాజయ్య, రాంరెడ్డి, ఆనందరావు, సంజీవ్, ఒదెలు, కిషన్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు టికెట్ నేతకాని కులస్తులకే ఇవ్వాలి

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్31, ప్రభాతవార్త*

చెన్నూరు నియోజక వర్గ టికెట్ నేతకాని కులస్తులకు కేటాయించాలని భూపాలపల్లి జిల్లా నేతకాని మెహర్ హక్కుల పరిరక్షణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోమాస భూమయ్య డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం సంఘం సమావేశం నిర్వహించగా భూమయ్య మాట్లాడుతూ చెన్నూరు టికెట్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోమాస శ్రీనివాస్‌కు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాజేష్, బొౌతు రమేష్, సరోవరం శాస్త్రీ, సురేష్, బిక్షపతి, విజేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా శ్రీదేవి భూదేవి సమేత వేటవేంకటేశ్వరుని తెప్పోత్సవం

*-భక్తజనంతో పోటేత్తిన శ్రీవారి అలయం ఆవరణం*

*గార్ల, అక్టోబర్31 ప్రభాతవార్త:*

గార్లమండల పరిధి శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని తెప్పోత్సవం మంగళవారం సాయంత్రం కనుల పండువగా వైభవంగా జరిపించారు. చుట్టు ప్రక్కల గ్రామాలు, జిల్లాల నుండియే కాకా హైదరాబాద్, నల్గొండ జిల్లాల నుండి వచ్చి దర్శించుకున్న భక్తులు పునీతులైనారు. గార్లమండల పరిధిలోని మర్రిగూడెం సమీపంలో సాక్షాత్తు తిరుపతి ఏడుకొండల స్వామి వేట మార్గాన వచ్చి వెలసిన శ్రీవేటవెంకటేశ్వస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వరోజు తదియ మంగళవారం ఉదయం 7గం.లకు అర్చకులు ఆలయ ంలో ప్రాభోదకి, 8గం.లకు నిత్యహవనము, బలిహరణ, సదస్యం, మద్యాహ్నం 2గం.ల నుండి 4గం.ల వరకు పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామి, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సర్పంచ్‌లు భూక్య బుజ్జి, అజ్మీర బన్సిలాల్, అమ్మవారలకు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గ సభ్యులు మల్లం పరీక్షన్ నరేందర్, మేకల వెంకటేశ్వర్లు, ఆలయమాజీచైర్మన్ భూక్య లక్ష్మీకస్నానాయక్, ప్రముఖులు, భక్తులు వేదపండితుల మంత్రోత్సరణ, సన్నాయి మేళతాళాలు, మంగళవాయిద్యాలు వెంట రాగా ఏడుకొండల వాడ వెంకటరమణ గోవిందా.. గోవిందా నామస్మరణాలు మారుమ్రోగగా భక్తిగా గరుఢశావలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇచ్చట కోరికలు తీర్చిన స్వామివారికి భక్తులు



జంతుబలి ఇవ్వడం ఒప్రత్యేకత. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలైన కళ్యాణతంతు, తెప్పోత్సవానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. అనంతరం గం.4.05ని.లకు అనాదిగా వస్తున్న ఆనవాయితీగా ప్రతీయేటా లాగే శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరుడున్ని ఆలయ ఆవరణంలో ఆనాటి కాలంలో నిర్మించిన కోనేరులో ప్రత్యేకంగా పూలమాలలతో సుందరంగా అలంకరించిన హంసతెప్పవాహనంపై గోవిందా హరిగోవిందా.. వెంకట రమణగోవిందా గోవిందా... అంటు అర్చకుల, భక్తుల నామస్మరణంతో ఆలయం ఆవరణమంతా మారుమ్రోగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయకమిటి, ప్రజాప్రతినిధులు, వంశపార్యంపర్య ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, సనత్‌కుమారా చార్యులు, శ్రీనివాసామూర్తి, వెంకటరామస్వామి, సాయిఫణింద్రస్వామి, శేషుస్వామి, మధుస్వామి, గోవిందాస్వామి, అచ్యుతానందా స్వామి, ప్రవీణ్‌కుమార్‌స్వామి తెప్పోత్సవాన్ని కనుల పండువగా అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు తెప్పోత్సవాన్ని కనులారా తనివితీర తిలకించి



దర్శించుకొని జన్మసార్ధకం చేసుకున్నారు. ఈతెప్పోత్సవాన్ని గార్లకు చెందిన కోట వంశస్తులు ప్రత్యేకంగా పాల్గొని నిర్వహించడం ఆనవాయితీట. ఎస్సై బాణోత్ వెంకన్న నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. అమ్మపాలెం గ్రామస్తులు, గార్ల మాజి సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ భారతీదంపతులు, మర్రిగూడెం మాజి సర్పంచ్ మూడ్‌నందులాల్, అమ్మపాలెం గ్రామస్తులు, గార్లమర్రిగూడెం ప్రముఖులు, టిటిడి దేవస్థాన ప్రచార కమిటీ సభ్యులు మాళోత్ రాములునాయక్, పుల్లఖండం రమేష్‌బాబు దంపతులు, పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మి దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, పబ్బిశెట్టి రంగారావు తరంగణి దంపతులు, పుల్లఖండం శ్రీనివాస్ లక్ష్మి, రాంబాబు దంపతులు, చంటి, బంజార యువజనసేన భూక్య రాంసింగ్, గిరి, జవహర్‌లాల్, రమేష్, శ్రీనివాస్‌గుప్తాదంపతులు, కనఖశేఖరం దంపతులు, అధికసంఖ్యలో గార్ల, మర్రిగూడెం భక్తులు, చుట్టుప్రక్కల మండలాల ప్రజలు, ఇతర జిల్లాలకు చెందిన భక్తులు, తదితరులు పాల్గొని తెప్పోత్సవాన్ని తిలకించారు.

## దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఘనత ఇంధిరాగాంధికే దక్కుతుంది



*గార్ల, అక్టోబర్31 ప్రభాతవార్త:*

దేశంలో అన్నివర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఘనత మాజీప్రధాని ఇంధిరాగాంధికే దక్కుతుందని కాంగ్రెస్‌పార్టి మండల కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ అన్నారు. దేశ మాజి ప్రధాని శ్రీమతి ఇంధిరాగాంధి వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కాంగ్రేస్ పార్టి కార్యాలయంలో ఇంధిరాగాంధి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మహిళా నాయకురాలు శంషాద్‌బేగం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆమే హయాంలో దేశంలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంగా గరీబ్ హటావో అనేనినాదాంతో ప్రజలకు కూడు, గూడు గుడ్డ అందించాలని, అవాస్‌యోజన కింద నిరుపేదలకు ఇండ్లు నిర్మాణం చేపట్టారని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి వారి హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని ఆమే చేసిన సేవలను కొనియాడారు. దేశంలో అట్టడుగున ఉన్న గిరిజనులను ఎస్టి జాబితాలో చేర్చి వారి జీవితాల్లో వెలుగుల నింపిన ఆశాజ్యోతి ఇంధిరాగాంధి అన్నారు. ఈకార్యక్రమంలో పార్టి సినీయర్ నాయకులు దీకొండరాము, అల్లం వెంకటేశ్వర్లు, గందసిరి నానిగౌడ్, లింగాల జెన్నయ్య, ధరావత్ సురేష్, భూక్య చరణ్, వాంకుడోత్ రవి, రజాలి, భద్రు, తదితరులున్నారు.



మర్రిగూడెంలో ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న ఎస్సై వెంకన్న

## ఎల్ఐసి డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆనంద్



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జీవితభీమా సంస్థలో గత 11సంవత్సరాలుగా ఎస్సి, ఎస్టి, బిసి వెల్ఫేర్ అసోసియేషన్‌ప్రసిడెంట్‌గా అందించిన సేవలకు గాను వరంగల్ రిజినల్ బాడి నందు వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. నా సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చిన డివిజనల్ సెక్రటరి కిషన్‌నాయక్, ఎం.లక్ష్మినారాయణ, మహబూబాబాద్ బ్రాంచ్ సెక్రటరీ, అసోసియేషన్ సభ్యులకుప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉద్యోగస్తుల హక్కులను కాపాడడం కోసం కృషిచేస్తానన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరిన మాలిక్‌చౌహన్



*మహబూబాబాద్, అక్టోబర్31, ప్రభాతవార్త*

మహబూబాబాద్ బిజెపి రూరల్ ప్రధాన కార్యదర్శి మాలిక్‌చౌహన్ కాంగ్రెస్ పార్టీలో చేరగా మంగళవారంకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నంశ్రీకాంత్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అభ్యర్ధి డాక్టర్ మురళినాయక్ కండువా కప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాలిక్‌చౌహన్ మాట్లాడుతూ.. బిజెపిలో నిఖార్సైన కార్యకర్తలకుసముచితస్థానం లేదని, అవమానాలను ఎదుర్కొనైనా పార్టీకోసం పనిచేద్దామనుకుంటే బిజెపి పార్టీ అభ్యర్ధి విదివిదానాలు నచ్చక కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మురళినాయక్ గెలుపు కోసం పట్టుదలతో కృషిచేస్తానని అన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## నలందలో జాతీయ ఐక్యత దినోత్సవం




*మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) అక్టోబరు 31 ప్రభాతవార్త:*

స్థానిక నలందా డిగ్రి కాలేజీలో ఎన్ ఎస్ఎస్ యూనిటీ అద్వర్యంలో మంగళవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి సందర్బంగా జాతీయ దినోత్సవంను జరిపారు. బారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చెనాటికి సుమారు 580 ప్రాంతాలు వివిద సంస్థానాలుగా చక్రవర్తులు,రాజులు ,నిజాం ప్రభువుల పరిపాలనలో ఉండేవి.ఈ అన్ని సంస్థానాలను సర్దార్ వల్లబాయ్ పటేల్ కృషివల్ల బారతదేశంలో విలీనం చెయ్యడం జరిగింది. పటేల్ కృషి త్యాగం నేటియువతకు అదర్శమన్నారు కళాశాల ప్రిన్స్‌పల్ కృష్ణప్రసాద్. ఈ కార్యక్రమంలో విద్యార్దులతో పాటు జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీపాల్‌రెడ్డి,వైస్‌ప్రిన్స్‌పాల్ కెబి శంకర్ ,ఎన్ఎస్ఎస్ పిఓ కె ప్రసాద్ ,అద్యాపకులు రమేష్ ,తిలక్ ముత్తయ్య పాల్గోన్నారు.ఇంకా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ర్యాలీలో పాల్గోన్నారు.

## ఇందిరాగాంధీ వర్దంతి వేడుకలు



*మహబూబాబాద్, అక్టోబర్31, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో జాతీయ ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివన్నారు. భారతదేశంలో అనేకసంస్కరణలు తీసుకొచ్చి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అభ్యర్ధి డాక్టర్ మురళినాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్, ఒబిసి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న సీతారాములు, పట్టణ ఒబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, మండల అధ్యక్షుడు పుణ్యపుర్తి ఐలయ్య,ఎస్టిసెల్ పట్టణ అధ్యక్షుడు తేజావత్ శంకర్, నాయకులు సంపంగి రాంచంద్రు, రాజేందర్‌గౌడ్, కొత్త యుగేందర్‌రెడ్డి, గట్టయ్య, శణ్ముకచారి పాల్గొన్నారు.

## క్వింటన్నర పులిహోర ప్రసాదం వితరణ

*గార్ల, అక్టోబర్31 ప్రభాతవార్త:*

ఏడుకొండలవాడు స్వయానా వేటమార్గనా వచ్చి గార్ల మండల మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగార ంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలలో మంగళవారం స్వామివారి ఆలయం ఆవరణంలో మండల ఆర్యవైశ్యసంఘం ఆద్వర్యంలో 1క్వింటా 50కేజీల పులిహోర ప్రసాదంను పంపిణి చేశారు. శ్రీవేటవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తెప్పోత్సవంను తిలకించడానికి వచ్చిన భక్తుల కోసం ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో పులిహోర ప్రసాద పంపిణి జరిగింది. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం పెద్దలు పుల్లఖండం రమేష్‌బాబు, మండల అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ, కార్యదర్శి పుల్లఖండం కనకశేఖరం, కోశాధికారి కొదుమూరి రాకేష్, సభ్యులు పుల్లఖండం రాంబాబు, వేమిశెట్టి శ్రీనివాసరావు, పుల్లఖండం శ్రీనివాసరావు, సోమాశ్రీకాంత్, తదితరులున్నారు.

# కళాశాలలో జాతీయ సమైఖ్యత దినోత్సవం



నెల్లికుదురు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31 భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురష్కరించుకుని వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళరిస్తూ ఘనంగా జాతీయ సమైఖ్యత దినోత్సవం నిర్వహించారు. మంగళవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురష్కరించుకుని విద్యార్థులకు జాతీయ సమైఖ్యతపై ప్రతిజ్ఞ, క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి మర్సకంట్ల అనీల్ మాట్లాడుతూ.... సర్దార్ వల్లబాయ్ పటేల్ స్వాతంత్ర్య పోరాటంతోపాటు కిసాన్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, విదేశి వస్తువుల బహిష్కరణ, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. భారతదేశ ఐఖ్యతకు, దేశ భద్రతకు సర్దార్ వల్లబాయ్ పటేల్ ఆహార్నిషలు కృషిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు ప్రకాష్‌బాబు, కవిరాజు, రాంమూర్తి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, స్పందన అద్యాపకేతర సిబ్బంది సైదా, ప్రదీఫ్, కెక్కెర్ల లక్ష్మన్, బోనగిరి గౌరీశంకర్, మంగమ్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహణ ఉండాలి

నెల్లికుదురు, అక్టోబర్ 31, ప్రభాతవార్త



సమాజంలోని ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహణ కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైర్మెన్ మండల న్యాయ సేవాసంస్థ మట్టా సరిత అన్నారు. మంగళవారం మండల న్యాయ సేవాసంస్థ తొర్రూరు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రత్యేక అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు న్యాయ సేవలను ఉపయోగించుకోవాలని తెలియ చేసెందుకుగాను మొబైల్ వ్యాన్ సేవల ద్వార ఈ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైనర్లు వాహానాలను నడుపొద్దని, నడిపితే చట్టరీత్య నేరమని, రైతులు వ్యవసాయ చట్టాలను గురించి తెలుసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినీలకు చట్టాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. అయా కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు లాలు, న్యాయవాదులు ఘనపురం రామకృష్ణ, అశోక్, కృపావతి, గౌస్, శ్రీనివాస్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత, విద్యార్థినీలు తదితరులుపాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడనున్న ఎమ్మెల్సీవర్గీయులు

నెల్లికుదురు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని వివిద గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు వర్గీయులుగా చెప్పుకునే ముఖ్య నేతలు, తమకు పార్టీలో ఎటువంటి గుర్తింపు దక్కడం లేదని, పలు ఆవేదనతో కూడిన అంతర్గత వ్యవహారాలతో ఎడమొకం, పెడమొకంగా గత కొద్ది కాలంగా ఉంటున్న నేతలు మంగళవారం ఓ రహాస్య ప్రదేశంలో సమావేశమై బిఆర్ఎస్ పార్టీకి వీడేందుకు సంసిద్దులౌతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగ సమావేశంలో కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు : జడ్పిటీసి

నెల్లికుదురు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని నర్సింహులగూడెం, ఆలేరు గ్రామాల్లోని వివిద పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసి వనగండ్ల లక్ష్మి భర్తి వెంకన్నతోపాటు ఆలేరు గ్రామానికి చెందిన మండల బిజేవైఎం ప్రధాన కార్యదర్శి ముత్యాల నరేష్, మరిపెల్లి సురేష్‌లు బిజెపి పార్టీకి రాజీనామ చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరగా తాము బిఆర్ఎస్ నాయకులతో కలిసి పార్టీ కండువా కప్పి ఆహ్వానించినట్లు తెలిపారు. అయా కార్యక్రమాల్లో నర్సింహులగూడెం ఎంపిటీసి వెశాల క్రిష్ణయ్య, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, ఆలేరు ఉప సర్పంచ్ ఎండి షరీఫ్, రూపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంకె బ్రాహ్మం, కాలేరు సంజయ్, గుదే దోవర్దన్, మద్దినేని వెంకన్న, తారక రామరాజు, సుధాకర్, రాజన్న, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భౌతికాయానికి ఘన నివాళ్ళు : మాలమహానాడు

నెల్లికుదురు, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మండలం లోని మధనతూర్తి గ్రామానికి చెందిన బేతుమల్ల ఎల్లమ్మ(ఎస్టేరు) అనారోగ్యంతో మృతిచెందగా, జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలీట్‌బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్, జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి చదల ఏకాంతం, నెల్లికుదురు మండల సంఘం అధ్యక్షులు కారెం ప్రశాంత్‌లు మృతురాలు పార్ధివా దేహానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజేష్, శ్రీకాంత్, పగిడిపల్లి రాములు, గాజుల ఉప్పలయ్య, అశోక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటా

నర్సింహులపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళల కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని డోర్నకల్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్ది భూక్య సంగీత అన్నారు. మంగళవారం మండలంలోని బంజరకు చెందిన ఎర్రనారాయణ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాధంలో గాయాలై చికిత్స పొందుతు మృతి చెందటంతో ఇంటికి వెళ్ళి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరమార్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మురళినాయక్‌కు పాట బహుకరణ

ఇనుగుర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రేస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లం అజయ్ తనస్వంత ఖర్చులతో మానుకోట అసెంబ్లీ అభ్యర్దిగా మురళినాయక్ గెలుపుకోసం రూపొందించిన పాటలతో కూడిన సిడిని, జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే అభ్యర్ది డాక్టర్ మురళినాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు కొట్టం మహేందర్‌రెడ్డి, చరణ్‌కుమార్‌రెడ్డి, అనుమాండ్ల జగన్, రాజు, సందీఫ్, మల్లేష్, నీలం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

బచ్చన్నపేట, అక్టోబరు 31 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపుకోరుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధి పనుల గురించి ఆరు గ్యారంటీల గురించి ప్రతీ మహిళకు అర్థమయ్యేలా వివరించారు. స్థానికుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేయి గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నల్లగోని బాలకిషన్, కోడూరి మహాత్మాచారి, బొమ్మర్ల వేణు, వందన, బుర్ర బాలమణి, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, అవదూత శ్రీనివాస్, పి.మోహన్‌రెడ్డి, సందెల రాము, దాచెపల్లి రాజయ్య, రాజు, సిద్దులు, వెంకటేశ్వర్లు, బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేసిన ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల, అక్టోబరు 31 ప్రభాతవార్త :

మండలంలో బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో మంగళవారం బీఆర్ఎస్‌నాయకుడు ఏల సుందర్ కుటుంబ సభ్యులచే వేదపండితులు ఉప్పల రమేష్‌శర్మ ఆంజనేయస్వామికి సింధూరం వేయించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏల సోమ సుందర్ కుటుంబ సభ్యులు, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ఎంపీపీ బస్వ సావిత్రి, బీఆర్ఎస్ నాయకులు గొడిశాల మల్లేశ్, నీలారపు వేణు, నర్సింహ, వేణు, కుమార్, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అశీర్వదించండి, అభివృద్ధి చేసి చూపెడుతా : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త



రాబోవు ఎన్నికల్లో అశీర్వదించి గెలిపిస్తే, అభివృద్ది చేసి చూపెడుతామని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఅర్ తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడంతోపాటు అభవృద్దిని చేశాడని, సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ప్రతి ఇంటిని చేరాయన్నారు. తాను ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసిఅర్ అశీస్సులతో నియోజకవర్గంలో 39వేల 6వందల పెన్షన్లు, 73వేల 5వందల మంది రైతులకు రైతు బందు, 11వేల మందికి కళ్యాణలక్ష్మి, 8వేల మందికి సిఎం సహాయనిధితోపాటు 24గంటల విద్యుత్ వంటి అనేక సంక్షేమాలను అందచేశామన్నారు. ప్రస్తుతం సిఎం ప్రవేశపెట్టిన ఎన్నికల మెనిపెస్టో అద్భుతంగా ఉందన్నారు. మెనిపెస్టోను ప్రజల్లోకి గుడుగడుపకు తీసుకెళ్ళాలన్నారు. కేవలం 20రోజులు తనకోసం కష్ట పడితే 5సంవత్స రాలు నియోజకవర్గంలో అబివృద్దికోనం తాను కష్ట పడు తామని అన్నారు. జిల్లా నాయకులు టేకుల యాద గిరి రెడ్డి, సర్పంచ్‌లు మేర్గు శంకర్, రవి కుమార్, వైసన ఎంపిపి దేవేందర్ నాయక్, మదుసూదన్‌రెడ్డి, సంపెట రాము, సంజీవరెడ్డి, సర్పంచ్‌లు రజితారెడ్డి, నాయకుల రవికుమార్, సుదీర్‌రెడ్డి, లింగారెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**గంగారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

గంగారం తహసిల్ కార్యాలయాన్ని ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో ఎంఎంఎఫ్, షాడో ప్రాంతాలు, రూట్ మ్యాపులు, కమ్యునికేషన్ ప్లాన్‌పై తహసిల్దార్‌తో సమీక్షించారు. అనంతరం గంగారం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ నిర్వహణ సిబ్బంది నియామకంపై, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై సెక్టోరియల్ అధికారులు, ఎంపిడిఓకు పలు సూచనలు జారీ చేసారు. తహసిల్దార్ రాముతో మాట్లాడి ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.






# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

**గంగారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

గంగారం పోలీస్‌స్టేషన్‌ను మహబూబాబాద్ డిఎస్పీ సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి ఆయుధాల పనితీరును తనిఖీ చేసారు. నేర పరిశోధనలో ప్రస్తుతం పోలీసుశాఖ ఉపయోగిస్తున్న సాంకేతిక నైపుణ్యాల గురించి డిఎస్పీ ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి వివరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌ను సందర్శించే పౌరుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఎస్ఐ దిలీప్‌కు పలు సూచనలు చేసారు. పోలీస్‌స్టేషన్ సందర్శన కార్యక్రమంలో డిఎస్పీ వెంట గూడూరు సిఐ కె ఫణిధర్ పాల్గొన్నారు.



# గోదాములు తనిఖీ చేసిన తహసిల్దార్

**గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని వివిధ సంస్థలకు చెందిన గోదాములను తహసిల్దార్ అశోక్‌కుమార్ మంగళవారం తనిఖీ చేసారు. గూడూరు శివారులో ఉన్న మార్కెట్ గిడ్డంగి, పిఏసిఎస్ గిడ్డంగిలను ఆయన సందర్శించి పూర్తిస్థాయిలో పరిశీలించారు. నెక్కొండ మార్కెట్‌వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిడ్డంగిలో కేసముద్రం మిల్లర్‌కు చెందిన ధాన్యం బస్తాల నిల్వలు ఉండగా వాటిని పరిశీలించి యజమాని దుర్గేష్ ద్వారా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా గోదాముల నిర్వాహకులు



ప్రతినిత్యం గోదాముల వద్ద కాపలా ఏర్పాటు చేసి తమకు రోజు వారి నివేదికలు అందజేయాలని ఆదేశించినట్లు తహసిల్దార్ తెలిపారు. అక్రమ స్టాక్ డంపింగ్ ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మద్యం దుకాణాలను కూడా తహసిల్దార్ అశోక్‌కుమార్ స్థానిక ఎక్సైజ్ సిబ్బందితో కలిసి మంగళవారం తనిఖీ చేసి ఆయా దుకాణాల్లో ఉన్న మద్యం నిల్వల వివరాలను సేకరించారు. బెల్టు షాపులకు మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకు ముందు తహసిల్ కార్యాలయంలో మండలంలోని తపాలా కార్యాలయాల పోస్టుమాస్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఓటర్ ఐడి కార్డుల పంపిణి గురించి తహసిల్దార్ సమీక్షించారు. మండలానికి కొత్తగా జారీ చేసిన ఓటర్ ఐడి కార్డుల సంఖ్య, వాటిలో పంపిణి చేసిన కార్డుల సంఖ్య గురించి వివరాలు సేకరించారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

**కొత్తగూడ అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటిల్ అన్నారు. కొత్తగూడ ఏజెన్సీ మండల కేంద్రంలోని పోలింగ్ స్టెషన్లు పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల రూట్ మ్యాప్‌తో పాటు పోలింగ్ బూతులలో మౌళిక సదుపాయాలు ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట తహశీల్ధార్ రమాదేవి, ఎంపీడివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం వాసికి డాక్టరేట్

**కేసముద్రం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



కేసముద్రం శివారు కిష్టాపురం గ్రామానికి చెందిన నల్లగొండ అశోక్ జెఎన్‌టీయు నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. యూనివర్సిటీలో ఎఫెక్ట్ ఆఫ్ వేర్ ట్రైనింగ్ డిజైన్స్ ఆన్ జనరల్ మోటార్ ఎబిలిటి ఇంటర్ కాలేజ్ ఎట్ బాస్కెట్ బాల్ విభాగంలో చేసిన పరిశోధనలకు గాను తనకు యూనివర్సిటీ పిహెచ్‌డి ప్రధానం చేసిందని అశోక్ తెలిపారు. యూనివర్సిటీ సెక్రెటరీ దిలీప్ కుమార్ చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టా అందుకున్నట్లు తెలిపారు. పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా దూసుకుపోవచ్చనే దానికి అశోక్ ఒక ఉదాహరణ అని జెఎన్‌టియు పిడి దిలీప్‌కుమార్ అభినందించారు. ఇదిలా ఉండగా గ్రామీణస్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి డాక్టరేట్ సాధించిన అశోక్‌ను స్థానికులు అభినందించి హర్షం వ్యక్తం చేసారు.

# మిత్రుని వైద్యానికి ఆర్థిక చేయూత



**కేసముద్రం రూరల్, అక్టోబర్31, ప్రభాతవార్త**

మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కందిపాటి రాము రెండు రోజుల క్రితం అనారోగ్యానికిగురి కాగా హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించారు. రాములు పేద కుటుంబానికి చెందినవాడు కావడంతో మిత్రులు గ్రామస్థుల సహకారంతో జమచేసిన రూ.24వేలు రాము తల్లికి మంగళవారంఅందజేశారు. రాము కొలుకునే వరకు అండగా ఉంటామని హామి ఇచ్చారు. సహాయం చేసిన వారందరికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, యాకయ్య, శరత్‌పటేల్, సురేష్, హరీష్, అనిల్, ముఖేష్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

**కొత్తగూడ అక్టోబర్ 31 ప్రభాతవార్త**



కొత్తగూడ మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన కొత్తపల్లి, పొగుళ్ళపల్లి, కోనాపురం, రేణ్యాతండా, గుంజేడు పోలింగ్ బూతులను మంగళవారం మహబూబాబాద్ డిఎస్పీ సత్యనారాయణ పరిశీలించారు. ముందుగా గుంజేడు ముసలమ్మ దేస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ స్టేషన్లలో ఎవరేవరు ఉంటున్నారో వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట గూడూరు సిఐ పణిదర్, ఎస్సై నగేష్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బిజెపి బహిరంగసభను విజయవంతం చేయాలి



**గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

గూడూరు మండల కేంద్రంలో ఈనెల 2న (నవంబర్) జరిగే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్ కోరారు. గూడూరులో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడూరులో జరిగే బహిరంగ సభకు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విచ్చేస్తున్నారని తెలిపారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. స్థానికుడైన బిజెపి మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి హుసేన్‌నాయక్‌ను గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడన్నారు. హుసేన్‌నాయక్ గెలుపును కోరుతూ ఏర్పాటు చేస్తున్న ఈటెల బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్దెత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసి సభ్యుడు ధర్మారెడ్డి, నాయకులు కొమురయ్య, సుధాకర్, సురేందర్, మల్లయ్యగౌడ్, నాగరాజు, మల్లేష్, శేఖర్‌రెడ్డి, మోదిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ ఐక్యత దినోత్సవం



**గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం (నేషన్ యునిటీ డే) నిర్వహించారు. ఈమేరకు అంగన్వాడీ కేంద్రాల లబ్దిదారులను కేంద్రాలకు ఆహ్వానించి ఐక్యత దినోత్సవ ప్రధాన్యతను వివరించారు. జాతీయ జెండాలను ప్రదర్శించారు. మండలంలోని జగన్నాయకులగూడెం అంగన్వాడీ కేంద్రంలో టీచర్ భారతి ఆధ్వర్యంలో ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**పోలీసుల యూనిటీ ఫర్ రన్....**

జాతీయ ఐక్యత దినోత్సవం (ఏక్తా దివస్)ను పురస్కరించుకొని పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం యూనిటీ ఫర్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఫణిధర్, ఎస్ఐలు రాణాప్రతాప్, వంశీధర్‌లతో పాటు సిబ్బంది, పట్టణవాసులు పాల్గొని ప్రధాన రహదారిపై రన్నింగ్ చేసారు.

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి :

గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికలలో మార్పులు చోటు చేసుకు న్నందున గమనించాలని వాటిపై పూర్తి అవగాహన పొందా లన్నారు. సమన్వయంతో సంయు క్తంగా ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహి ద్దామని, ఎటు వంటి ఆటంకాలు లేకుండా విజయ వంతంగా పూర్తి చేద్దామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సిపిఓ సుబ్బా రావు, విద్యా శాఖ అధికారి రామా రావు, ఎన్నికల నోడల్ అధికారులు సూర్య నారాయణ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ, అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయి

మొదటి పేజీ తరువాయి :

ఇంటికి ప్రచారం నిర్వహించారు. డివిజన్లో పెద్ద ఎత్తున మహిళలంతా కదిలి వినయ్ భాస్కర్కు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎక్కడికెళ్లినా ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజల యొక్క ఆదరణ చూసి ఈ సారి 50వేల మెజార్టీతో ఖచ్చితంగా గెలుస్తాననే ధీమాను వ్యక్తం చేశారు. గత 10 ఏళ్లలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరిగాయని అవే గెలిపిస్తాయని అన్నారు. ఎన్నికల సమయంలో వేరే పార్టీల వాళ్లు వస్తారని, ఎన్నికలు ఉన్నా లేకున్నా మీలో ఒక కుటుంబ సభ్యుడిగా, ఇక అన్నగా, ఒక తమ్ముడిగా, ఏ సమస్య వచ్చినా మీకు అండగా, మీ గల్లికి, మీ ఇంటికి వచ్చాననే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందుల్లో ఉన్నటువంటి వారిని హాస్పిటల్లో కలిసి పరామర్శించి వారికి అండగా నిలిచానన్నారు. వరదలు వచ్చినప్పుడు మీకు కష్టాలు వచ్చినా కూడా మీ కష్టసుఖాలలలో పాలుపంచుకున్నానన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కేసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికి గడపగడపకు అందేలా చూస్తున్నారని అన్నారు. అందులో భాగంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ వంటివి వచ్చినప్పుడు నేనే మీ ఇంటికి స్వయంగా వచ్చి ఇచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొంత మంది రాజకీయ నాయకులు, వలస పక్షులు ఎన్నికలు వచ్చినప్పుడే ఇక్కడికి రావడం, కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. వారు మీకు ఎటువంటి ఆపద వచ్చినా మీ వాడకు రారు. మీ ఇంటికి రారు. మీకు కష్టం వచ్చినప్పుడు కూడా రాని వారి గురించి ఆలో చించకుండా మీ కష్టసుఖాలలో పాలుపంచుకునే నన్ను మీరు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఆరో డివిజన్కు చెందిన 200 మంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్లో చేరారు. వారిని పార్టీలోకి ఆహ్వానించారు.



ఈకార్యక్రమంలో ఎన్నికల డివిజన్ ఇంచార్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ఖాన్, స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ మిర్యాల కార్, దేవేందర్తో పాటు ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిపై హత్యాయత్నం కాంగ్రెస్ కుట్రే

**ఓటమి భయంతోనే రైడీ షీటర్లు గా మారుతున్నారు**

**చత్తీస్ఘడ్ నుండి డబ్బుల సంచు లతో వచ్చిన సీతక్క**

**దమ్మంటే డబ్బులు ఇవ్వకుండా సీతక్కను గెలువమనండి**

**సమ్మక్క సారక్క లపై ఒట్టేస్తుందా, మా అభ్యర్థి ఒట్టేస్తుంది**

**బడే నాగజ్యోతి డబ్బులు ఇవ్వకుండా ప్రజాబలంతో గెలుస్తుంది**

**ఎమ్మెల్సీ,ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జి పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్ నాయకులు రౌడీ షీటర్లుగా మారి, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేశారని ఎమ్మెల్సీ, ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని హరిత హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పై



హత్యా యత్నం చేశారని ఆయన తీవ్రంగా ఆరో పించారు. తమ పార్టీ అభ్యర్థి ఓటమి పాలవు తారనే నెపంతో కాంగ్రెస్ నాయకులు ఈ దర్ఘటనకు దిగజారారని అన్నారు. అలాగే ములుగు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క చత్తీస్ ఘడ్ నుండి కోట్లాది రూపాయలు డబ్బు సంచులను తీసుకువచ్చి, నర్సంపేట నియోజక వర్గానికి సైతం డబ్బుల సంచులు పంపించడం జరిగిందిన ఆయన పేర్కొన్నారు. గూడెప్పాడు దగ్గరలో ఉన్న ఎన్ఎస్ఆర్ గార్డెన్ వద్ద సీతక్క డబ్బుల సంచులు తీసుకువచ్చిందని తెలువదా అని ఆయన తెలిపారు. ములుగు నియోజ కవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుస్తుందనే భయంతో ఇలాంటి పనులకు పూను కుంటుందని పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఇది నిజం కాకుంటే సీతక్క సమ్మక్క సారలమ్మ దేవతల సాక్షిగా ఒట్టేసి చెబు తుందా, అదే మా అభ్యర్థి బడే నాగజ్యోతి ఒట్టేసు ్తందని తెలిపారు. 10 సంవత్స రాల నుండి కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అభివృద్ధి చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం దేనని అన్నారు. సీతక్క తాను ఓడిపోతాననే భయంతోనే సర్పంచులకు, ఎంపీటీసీలకు రూ. 5 లక్షలు ఇస్తా నని వారి వద్దకు తిరుగుతుందని, ఇది ఎంత వరకు సమం జసమని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పొదెం క్రిష్ణ ప్రసాద్, ఎంపీటీసీ మహేష్ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, నాయకులు కన్నూరు రవిపాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

మొదటి పేజీ తరువాయి :



రానున్న ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవచ్చు అని ఎటువంటి ప్రలోభాలకు, బెదిరింపులకి బయపడాల్సిన అవసరం లేదని ప్రజలకి పోలీస్ అండగా ఉంటుంది అని ములుగు జిల్లా ఎస్పీ గౌసన ఆలం అన్నారు ఎవరికైన ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్ల దృష్టికి తీసుకురావలని ఇక్కడ నక్సల్స్ ప్రభావిత ప్రాంతం కాబట్టి అప్రమత్తంగా ఉన్నాం అని ఎన్నికలు శాంతి యుతంగా నిర్వ హించడానికి



జిల్లాపోలీస్ మెత్తం కృషిచేస్తుంది అని ప్రతిఒక్కరు తమ ఓటుహక్కుని వినియోగించుకోని తప్పకుండా ఓటింగ్ని విజయవంతం చేయలన్నారు అనంతరం మండల కేంద్రంలో ఆయన అధ్వర్యంలో ఫ్లాగ్మార్చ్ కార్యక్రమంని నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల వెంబడి ర్యాలీ నిర్వహించి ఎన్నికల విషయంలో ఎటువంటి అభద్రత అవసరంలేదని ప్రజలకి అవగహన కల్పించారు. అనంతరం మండల పరిధిలోని అలుబాకలో ఫ్లాగ్మార్చ్ నిర్వహించి స్థానిక ప్రజలకి అవగహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సిఐ బండారి కుమార్, ఎస్సైలు రేఖ అశోక్, కొప్పుల తిరుపతిరావు, సిఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## ఈస్ట్ జోన్ డిసిపి పి.రవిందర్

*నడికూడ, (ప్రభాతవార్త):*



రాబోయే శాసన సభ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు స్వేచ్ఛతో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈస్ట్ జోన్ డిసిపి పి.రవిందర్ అన్నారు. నడికూడ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ సమావేశానికి డిసిపి పులిగిల్ల రవిందర్ పాల్గొని ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా, స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రతీ ఒక్కరు సహకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో వరదాల ఏసిపి కిషోర్కుమార్, సీఐ వెంకట రత్నం, ఎస్సై శివక్రిష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రశాంతంగా జరగడానికి సహకరించండి

## రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా

## లేబర్, క్రిస్టియన్ కాలనీల్లో ఆకస్మిక తనిఖీలు

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అందరి సహకారం అవసరమని వరంగల్ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా అభిప్రాయ పడ్డారు. మంగళవారం ప్రచారం నిర్వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీల ప్రచార తీరును ఆర్ఓలు క్షేత్రస్థాయిలో లేబర్ కాలనీ, క్రిస్టియన్ కాలనీల్లో పరిశీలించి ఆకస్మి కంగా తనిఖీ చేసి వారి వాహనాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబం ధనల మేరకు ప్రచారం నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బోనాల కిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్ హెడ్ శ్రీనివాస్, ఆర్ఐ యుసుపొద్దీన్, సిఐ సురేష్ కుమార్, ఎస్ఎస్టి టీమ్ హెడ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.